# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

- అమెరికాతో సంయుక్తంగా తయారీ
- క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

బెంగలూరు,జూలై26(ప్రజాజ్యోతి): భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్


మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

**పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం**

ఇంఫాల్,జూలై26(ప్రజాజ్యోతి): మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 27 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 141 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:03 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## అత్యంత విశ్వసనీయ నేతగా

# ప్రధాని మోడీ

### గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

న్యూఢిల్లీ,జూలై26(ప్రజాజ్యోతి): ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల

మిగతా 12లో..

# సిద్ధాంత రాజకీయలు లేవు..

- స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తొన్నాయ్
- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- సిఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదానం

హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు.

మిగతా 2లో..




# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి



న్యూఢిల్లీ,జూలై26(ప్రజాజ్యోతి): పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది

మిగతా 12లో..

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

**హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు**



పనాజి,జూలై24(ప్రజాజ్యోతి): గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి,

మిగతా 12లో..

# అన్ని లెక్కలు తీస్తాం

- వడ్డీతో సహా కలిపి చెల్లిస్తాం
- రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు
- వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా
- మా పభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి): తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం

మిగతా 2లో..

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి?
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా, గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్‌రావు

హైదరాబాద్,జూలై24(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు- చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు

మిగతా 2లో..

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు**

హైదరాబాద్,జులై 26(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై

మిగతా 12లో..

# విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న వాహనం**

**ఇద్దరు పోలీస్ అధికారుల మృత్యువాత**

హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి): యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ

మిగతా 12లో..

# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

**ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం**

**డీఎన్ఏ టెస్టుతో బట్టబయలైన మోసం**

**కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**




హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు. ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు

మిగతా 12లో..

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్దం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్దం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్దం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ-ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ-ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ-ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటు-ందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ-ల్లో అవగాహన కల్పించారని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులటరే బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు- చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒక్కసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని చంద్రబాబు అంటు-న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని



అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్లు వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ-ఎంసీలు సరిపోతలేదని 40 టీ-ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిండని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు-న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

మొదటిపేజీ తరువాయి..

ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది.ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కృతులు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు- ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతీ 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.

# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆజె సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక ఒకాఆ÷ూ లైట్ మెషిన్ గన్, ఐదు ఒకాఆ÷ూ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (÷ూరలు) రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి.20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ--రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.



# అన్ని లెక్కలు తీస్తాం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు.

# సిద్ధాంత రాజకీయాలు లేవు..

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు-అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళు తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

### కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం
### మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి
### బిజెపి మెదక్ ఎంపి రఘునంద్ రావు డిమాండ్

హైదరాబాద్,జూలై26(ప్రజాజ్యోతి):బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.దేశానికి స్వాతంత్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు. దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

# బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు

పాట్నా,జూలై26(ప్రజాజ్యోతి): అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్లు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్లు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.



ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్లు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ-వల ప్రకటించారు.

## ఆయిల్ ఫామ్ పంటలు పరిశీలన



**దండేపల్లి, జూలై 26 ప్రజాజ్యోతి :** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్, మామిడి తోటలను జిల్లా ఉద్యానవన అధికారి అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఇప్పటినుంచి సస్యరక్షణ పద్ధతులు పాటిస్తేనే దిగుబడి ఉంటుందని పేర్కొన్నారు. వీటిలో కంది పెసర తదితర అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆమె వెంట క్లస్టర్ ఉద్యానవనాధికారి సహజ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ ప్రేరణ



**కాగజ్ నగర్ రూరల్, జూలై 26 (ప్రజాజ్యోతి) :** కాగజ్ నగర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ ఐదు సర్దార్ బస్తీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు కేటాయించబడిన లబ్ధిదారులు ఉత్సాహంగా ముగ్గు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్పుల రాజేందర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, కొబ్బరి కాయ కొట్టి శుభకార్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరలోనే మీ స్వంత ఇంటిలో ప్రవేశించండి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. సర్దార్ బస్తీ నివాసులు పాల్గొన్నారు.

## రోగులకు అందుతున్న సేవలు, ఇతర వైద్య సౌకర్యాల గురించి ఆరా


**– మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సుపరిడెంట్ కేశవరావును ఆదేశించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కాగజ్ నగర్ రూరల్: జూలై26 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం కలెక్టర్ వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో రోగులకు అందుతున్న సేవలు, ఇతర వైద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సూపరింటెంట్ కేశవరావును ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణ అంత కానీ రోగులకు వైద్య సేవ ముఖ్యమని తెలిపారు. ప్రజలు సంతృప్తి చెందితేనే ప్రభుత్వ పథకాలు, సేవలు సత్ఫలిస్తాయని అన్నారు. అలాగే సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాను ఆస్పత్రిని సందర్శించాలని ఆదేశించారు. హాస్పిటల్లో అందుతున్న సేవలు గురించి తెలపాలని సూచించారు. ఆస్పత్రి ఆవరణలో బురద, పిచ్చి మొక్కలు ఉన్నాయని, దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఎంపీడీవో కోట ప్రసాద్ ను బాగు చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాహా సిల్దార్ మల్లెపూల మధుకర్, ఎంపీడీవో కోట ప్రసాద్, హాస్పిటల్ సూపర్డెంట్, వైద్యులు ఉన్నారు.

## సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్"

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**రామకృష్ణాపూర్, జూలై 26(ప్రజాజ్యోతి) :** సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్" అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి



రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్య తగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు దేశం రుణపడి ఉంటుంది....







**వాంకిడి, జులై 26(ప్రజాజ్యోతి) :** జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ దేశ సైనికులకు భారత దేశ ప్రజల మైన మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో 26వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొనే వారు మాట్లాడారు. 1999 సంవత్సర%ళి% లో 26 జులై న పాకిస్తాన్ సైన్యం పై భారత దేశ సైనికులు కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ఈ విజయ్ దివస్ దేశంలో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాన్ల ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కార్గిల్ విజయ్ దివస్ ని పురస్కరించుకొని జేత్వాన్ బుద్ధ విహార్ దేశ సైనికుల విజయ గాథలపై భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో వనమా ఉత్సవం కార్యక్రమం చేపట్టి చెట్లు,పూల మొక్కలు నాటి కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు శ్యాం రావు దొండుజి దుర్గే, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,కోశాధికారి దుర్గం శ్రీనివాస్, బౌద్ధ సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే,నాయకులు దుర్గం పెంటు, జాడే మారుతి, సురేందర్, రమేష్ మనోజ్ నూతన్,జైపాల్, మహేష్, ఇంద్రజిత్, శ్రీధర్, భీమ్ రావు, చంద్రమణి నారాయణ, డీలజీ, విఠల్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు దేశం రుణపడి ఉంటుంది....

**◆ విపత్కర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలి ◆ కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26, (ప్రజాజ్యోతి) :** విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ప్రత్యేక అధికారి హరికిరణ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం చేపట్టిన రక్షణ విన్యాసాలను పరిశీలించిన అనంతరం వారు, అనంతరం బోటులో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భయపడాల్సిన అవసరం లేదని విపత్కర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి మట్టం, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై అధికారులను అడిగి తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అధిక వరద ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరులందరికీ నూతన రేషన్ కార్డులు-కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అరులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అరులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్ధిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ పడిగెల భూమన్న భూషణ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కొత్త రేషన్ కార్డులతో పేదలకు ప్రభుత్వ పథకాలు మరింత దగ్గరగా

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - ఎమ్మెల్యే బొజ్జు పటేల్








**ఖానాపూర్ జులై 26(ప్రజాజ్యోతి) :** కొత్త రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వ పథకాలు అన్ని పేదలందరికీ మరింత మెరుగ్గా అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రైతువేదికలో పలువురు అరులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులతో పేదలకు ఎంతగానో లాభం కలుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, పేదలకు అందరికి సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వ శ్రీకారం చుట్టింది అని చెప్పారు. పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ అన్ని తరగతుల్లో కనీసం 15 నిమి షాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...



**బెజ్జూర్ జూలై 25 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని శనివారం ఆదివాసి భవనం నందు ఆదివాసీ మండల అధ్యక్షులు కోరెత తిరుపతి మాట్లాడుతూ జీవో నెంబర్ 49 ని వెంటనేశాశ్వతంగా రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల పిలుపు మేరకు ఈనెల 28న కొమరం భీం, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని వారు కోరారు. 9 తెగల ఆదివాసీ ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మనేపెల్లి మల్లేష్, మాజీ సర్పంచ్ మడప శ్రీనివాస్, కొడప పుల్లయ్య, పోర్తేటి మధుకర్, దుర్గం ఆనంద్ రావు, మెడి సతీష్, పోర్తెటి నగేష్, పోల్క వెంకటేష్, మడే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## పాఠశాలకు ఆర్‌వో వాటర్ ప్లాంట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



**దండేపల్లి, జూలై 25 ప్రజాజ్యోతి :** మండలంలోని తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు 2005 - 06 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 65 వేల విలువగల ఆర్ వో వాటర్ ప్లాంట్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పిల్లలను దృష్టిలో పెట్టుకుని వారికి తాగునీటి వసతి కోసం వాటర్ ప్లాంట్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ఎం సుదర్శన్, ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## కోర్టు పనితీరుపై సమీక్ష సమావేశం

**– న్యాయమూర్తి శ్రీవాణి**

**– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నేతృత్వంలో పలు సూచనలు**





**నిర్మల్ జులై 26( జిల్లా ప్రతి నిధి) :** నిర్మల్ జిల్లా న్యాయ మండలిలో, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి అధ్యక్షతన, జిల్లా పోలీసు అధికారి డా.జి.జానకి షర్మిల సమక్షంలో కేసుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పోలీసు అధికారులకు,కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, చార్జ్‌షీట్లు దాఖలు వంటి అంశాలపై విపులంగా చర్చ జరిగింది. కేసుల విచారణలను వేగవంతం చేయాలని, సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, న్యాయ ప్రక్రియలు ఆలస్యంకాకుండా చూడాలని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా న్యాయమూర్తి శ్రీ వాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు జిల్లా సబ్ జడ్జి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాధిక, ఆర్ డి ఓ రత్న కల్యాణి, భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్ నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్,ఇన్స్పెక్టర్లు ఎస్ఐ లు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్,ఇతర కోర్టు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తణిఖీ చేసిన కలెక్టర్ వేంకటేశ్ దోత్రే

**సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా**



**కాగజ్ నగర్ రూరల్ జూలై 26 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వేంకటేశ్ దోత్రే మరియు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శనివారం కాగజ్‌నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ తణిఖీలో పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, టీచర్స్ హాజరు, విద్యార్థుల ఉపస్థితి, మిడ్-డే మీల్ నాణ్యత, తరగతి గదులు శుభ్రత మరియు ఏకాడెమిక్ ప్రగతి పై విస్తృతంగా పరిశీలించారు. కలెక్టర్ వేంకటేశ్ దోత్రే ఈ సందర్భంగా టీచర్లతో మాట్లాడి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి తరగతిలో హాజరు మరియు పాఠ్యాంశాలు సక్రమంగా జరిగేలా పరిశీలించాలని సూచించారు. అలాగే, మిడ్-డే మీల్ నాణ్యత మరియు శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా విద్యార్థులతో సంభాషించి, వారి సమస్యలు మరియు అవసరాలను అర్థం చేసుకున్నారు. స్కూల్లో సదుపాయాలు మరియు శౌచాలయాల స్థితిని పరిశీలించి, అవసరమైన మెరుగుదలలు త్వరితగతిన అమలు చేయాలని స్కూల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి పాఠశాల నాణ్యమైన విద్యను అందించేలా నిరంతరం మానిటరింగ్ చేస్తాము. ఈ తణిఖీలో కనిపించిన లోపాలను తొలగించడానికి తగిన చర్యలు తీసుకుంటాము. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ఇతర పాఠశాలలకు కూడా విస్తరించబడుతుందని తెలిపారు. ఈ తణిఖీ ద్వారా ప్రభుత్వం విద్యా రంగంలో నాణ్యత మరియు పారదర్శకతపై దృష్టి పెట్టినట్లు స్పష్టమవుతోంది. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల జూలై26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు(కుడి కాలువ)కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి,100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం కొరకు పాటుపడాలి: ఎంఈవో సురేష్





**మల్దకల్ జూలై26(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టొబాకో ఫ్రీ స్కూల్స్(పొగాకు రహిత పాఠశాలలు)కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొగాకు రహిత సమాజం కొరకు ప్లకార్డులు చేత పట్టుకుని, నినాదాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా సామూహిక ప్రదేశాల్లో విద్యార్థులచే నుక్కడ్ నాటికలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ, పొగాకు యొక్క పర్యవసనాలు గురించి విద్యార్థులు, దవారి తల్లిదండ్రులకు పొగాకు వినియోగం యొక్క నష్టాలను వివరించాలని పొగాకుకు ఎవరు బానిస కాకూడదని తెలిపారు. విద్యార్థులందరూ పొగాకు రహిత సమాజం కొరకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ నమోదుకు సహకరించండి

జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** నమోదు కోసము రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు ఎన్నికల ఈఆర్ఓ మధుసూదన్ నాయక్ కోరారు. శనివారము మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్ లో ఏజెంట్ల కోసం తమకు అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు. అలాగే ఓటర్ జాబితాలో ఏవైనా మార్పు చేర్పులు ఉంటే వెంటనే చేయించుకోవాలని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని అందుకు నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారి స్వప్న, ఆర్ ఐ శరత్ నాయక్, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వర్షం నీటితో కుంటల మారిపోయిన లక్ష్మీపల్లి రహదారి



**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని హజిలాపురం నుంచి లక్ష్మీ పల్లి వెళ్లే రహదారి వర్షంనీటితో కుంటల మారిపోయింది. మా గ్రామానికి రోడ్డు వేయాలని ఇటీవల ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారి పూర్తిగా అద్వాన స్థితిలో ఉన్నదని గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రహదారి మొత్తం వర్షం నీటితో కుంటల మారిపోయిందని ఎక్కడ గుంతలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి ఉన్నదని వాహన దారులు ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని మా గ్రామానికి రోడ్డు వేయాలని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సీపీఐ 23 వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

– ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి

– దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్



**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** వచ్చేనెల 5, 6న జడ్చర్లలో జరిగే సిపిఐ 23వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఎన్ ఎఫ్ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శ్రీనివాస్, కరపత్రాలు విడుదల చేశారు. ఆగస్టు 5,6, తేదీల్లో జడ్చర్ల లో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి %ఁ% దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురవ రాజు, ఎరుకలి పోచన్న, బాలు, రాజు, వెంకటేష్, శ్రీశైలం, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ కాలనీలో రోడ్లు అధ్వానం

**దేవరకద్ర జులై 26 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక బాలాజీ నగర్ కాలనీలో రోడ్లు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయని నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నది అని ఆ కాలనీ ప్రజలు అంటున్నారు. గత వారం నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లు మురికి కుంటల తయారై కనీసం ఇంటికి వెళ్ళడానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నారని ప్రజలు అంటున్నారు. మా కాలనీ గురించి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని మా కాలనీలో మట్టి రోడ్డు వేసినందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కొరుతున్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి రవి





**గద్వాల జూలై26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి సూచించారు. శనివారం జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్నందుకు జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది ప్రమాదాలు జరగకుండా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రజలు వెళ్లకుండా దారి మళ్ళించాలని అందుకు ఫ్లెక్సీ, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, త్రాగునీరు కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ స్పందిస్తూ, జిల్లాలో మామూలు సాధారణ వర్షపాతం నమోదైనదని, ప్రమాదకరమైన పరిస్థితులు లేవని తెలిపారు. అయినప్పటికిని జిల్లాలోని అన్ని మండలాలలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న పాత గృహాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాంతాలలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను సరి చేయడంతో పాటు క్లోరినేషన్ చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఫ్రైడే ఫ్రైడేగా నిర్వహిస్తూ, మురికి కాల్వలను పరిశుభ్రం చేయడం జరుగుతుందని, రోడ్లపై మురికి నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. డెంగు మలేరియా చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండ అన్ని తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని వారికి అవసరమైన యూరియా, ఫర్టిలైజర్ లను అందుబాటులో ఉంచమని తెలిపారు. ప్రస్తుతము జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉ ఒదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే 6052 కొత్త కార్డులు మంజూరు చేసి గ్రామ సభలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 29 వేల మంది పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసు శాఖ కూడా అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉందని, సాధారణ వర్షపాతం నమోదు అయినందున ఇక్కడ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ ప్రగతి, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, డి.ఎస్.పి.మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మాతృ మరణాలు లేకుండా వైద్యసేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల జూలై26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వ ఆసుపత్రులలో మాతృ మరణాలు సంభవించకుండ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాలపై, వైద్య సిబ్బందికితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడా కూడా మాతృ మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పని చేయాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మాతృ మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, సమన్వయం చేసుకుంటూ గర్భిణీ స్త్రీలను, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వరాదని ఒకవేళ ఇచ్చినచో అటువంటి ఆర్.ఎం.పి.లపై క్రిమినల్ కేసు నమోదు చేయమని జిల్లా వైద్యాధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బింగిదొడ్డి గ్రామంలో బాలింతకు, డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఆర్.ఎం.పి. వైద్యుడు ఇంటిదగ్గర ఇంజక్షన్ వేయడం ద్వారా బాలింత మృతి చెందడం జరిగిందని, ఆ బాలింత మృతికి కారణమైన ఆర్ఎంపిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్ జిల్లా వైద్య అధికారికి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారులు ఫీల్డ్ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, హై రిస్క్ లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను, బాలింతలను ప్రతిరోజు తప్పనిసరిగా గృహ సందర్శన చేసి మాతృ మరణాలను అరికట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యాధికారులు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ బృందం జిల్లాల్లోని అన్ని ప్రైవేట్ ఆసపత్రులను సందర్శించి ప్రైవేట్ ఆసుపత్రులలో యాజమాన్యం వారు స్టెరైజ్డ్ ఆపరేషన్ మెజర్స్ పాటిస్తున్నారా లేదా అని చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రసూన రాణి, ఇటిక్యాల ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డా.రాధిక, గట్టు ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డా.రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, తిరుమలేష్ రెడ్డి(ఏ ఎస్ ఓ), నరసయ్య, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

## స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ముగిసిన భజన సప్తాహం

– పాదయాత్రతో పవిత్ర కృష్ణా జలాలతో అభిషేకాలు







**మల్దకల్ జూలై26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత శనివారం నుండి నిర్వహించిన భజన సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల భజన మండలి భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా మల్దకల్ గ్రామానికి చేరుకున్న వాల్మీకి పూజారులు, అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో మూల విరాట్యుతోపాటు, గోవిందరాజస్వామి, ఆంజనేయ స్వామి, శివాలయంలో అభిషేకం నిర్వహించి మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి గ్రామస్తులు, భక్తులు, భజన మండలి సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సప్తాహ భజనకు సహకరించిన భజన మండలి సభ్యులు, అన్నదాన దాతలు, గ్రామస్తులు, భక్తులకు, దేవాలయ సిబ్బందికి ఆలయ సిబ్బందికి యోగేశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి హార్మోనిస్ట్ పచర్ల రాఘవేంద్ర చారి కి చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సప్తహభజన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నల్లారెడ్డి పెద్దొడ్డి, రెండవ రోజు ఐజ బోజ్జయ్య, మూడవరోజు రాముడు ఆరగిద్ద, 5వ రోజు మంగలి మల్దకల్ మల్దకల్, ఆరవ రోజు సిద్ధ నర్సింలు అండ్ బ్రదర్స్ మల్దకల్, అలాగే చివరి రోజు బి.ఎన్.నర్సింలు శేషంపల్లి గ్రామం వాస్తవ్యులు అన్నదానం నిర్వహించారు.

## శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

– పరమశివునికి రుద్రాభిషేకాలు



**నాగర్ కర్నూల్ : జులై 25 ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం శుక్లా పక్షం శనివారం బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిలతైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిల తైల అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసంలో స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితమని భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉ ఒటుందన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక మహాన్యాస రుద్రాభిషేక పూజలు, అర్చనలు, జమ్మి చెట్టుకు ప్రదక్షణలు చేసారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు. కార్యక్రమంలో చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 31న, ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

– ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ

**నాగర్ కర్నూల్: జులై 26 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 31న (గురువారం) నాడు ఉ: 9 నుండి 11గం:వరకు ఉచిత కంటిచికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఎ నుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అసక్తి గలవారు ముందుగా బి.పి, షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.



## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్








**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూలై 26 :** కార్గిల్ విజయ దివస్ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులకు ఆపరేషన్ సింధూర్‌లో పాలుగోన్నా సైనికులకు మరియు సైనిక విధులలో ఉన్న వారి కుటుంబ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవి కిరణ్ హాజరై సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం రవి కిరణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం లో సైనికులను మరియు వారి కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తాం. ఇది భారతదేశం మరియు భారత సైన్యం విజయాన్ని గుర్తు చేసుకునే రోజు, 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత సైన్యం విజయం సాధించినా దానికి గుర్తుగా ఈకార్యక్రమం నిర్వహించడంజరుగుతుంది. భారత సైన్యం ఆపరేషన్ విజయ్ పేరుతో ఈ యుద్ధాన్ని నిర్వహించి శత్రువులను తరిమకొట్టింది. అనంతరం పాకిస్తాన్ సైన్యం లొంగిపోగా భరత్ విజయాన్ని సాధించింది. ఈ యుద్ధం లో 527 మంది భారత జవాన్లు వీర మరణం పొందారు దేశం ఈరోజు వీర సైనికులను గౌరవిస్తూ, దేశభక్తిని గుర్తు చేస్తూ జరుపుకుంటున్నాం అని అన్నారు. అనంతరం సయ్యద్ గాలిఫ్ మాట్లాడుతు భూపాలపల్లి జిల్లా లోని మాజీ సైనికులు మరియు సైనికుల కుటుంబలాకు ఎటువంటి కష్టం వచ్చిన భూపాలపల్లి భారతీయ జనతా యూవమోర్చ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం నాయకులు వంశీ, కిరణ్, బీజేపీ నాయకులు ఊరటి మునెందర్, కోరే సుధాకర్, కోమటి రాజశేఖర్, మరియు ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

## చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేయాలి

**ఐద్వా తొరూరు మండల కార్యదర్శి బొల్లం మమత**



**తొర్రూరు, జులై 26 (ప్రజాజ్యోతి) :** చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు తక్షణమే ఆమోదింప చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం తొరూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొల్లం మమత మాట్లాడుతూ, వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు వెంటనే పెన్షన్ మంజూరి చేయాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. మహిళలపై అత్యాచారాలు జరిగితే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలకు అనుగుణంగా మరోసారి తప్పు చేసేందుకు భయపడేలా కఠినంగా శిక్షించాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జులై 28 జిల్లా కేంద్రంలోని పెరుమానుల జగన్నాథం భవనంలో ఐద్వా 2వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పిఎసిఎస్ గోదాం తనిఖీ





**మొగుళ్ళ పల్లి (జూలై 26) ప్రజాజ్యోతి :** మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను శనివారం స్థానిక ఎస్సై అశోక్, ఎఓ సురేందర్ రెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియ, ఎరువుల నిల్వలకు సంబంధించిన వివరాలు, కొనుగోలు రశీదులు, అమ్మకపు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, ధరల పట్టికలను పరిశీలించారు. ప్రతి రైతుకి వారి యొక్క వ్యవసాయ భూమి విస్తీర్ణాన్ని బట్టి, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆదేశాల మేరకే యూరియ, ఇతర ఎరువుల బస్తాలను రైతులకి పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. నానో యూరియ, నానో డిఏపి వాడకం, నానో యూరియ వాడడం వల్ల కలిగే లాభాలు, సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాల గురించి రైతులకు వివరించారు. మండల డీలర్లు సూచించబడిన చట్టలకు లోబడి అమ్మకాలు జరపాలని లేని ఎడల సదరు చట్టలలో పొందుపరిచిన నియమాలనుసారంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డుతో సంబంధిత కేంద్రాలనుండి ఎరువులను పొందాలన్నారు. ఈ తనిఖీలో సిఈఓ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరజవాన్ సతీష్‌కు ఘన నివాళి



**వరంగల్ సిటీ, జూలై26(ప్రజాజ్యోతి) :** 1999సం. జూలై 26న కార్గిల్ లో భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంతో వీరోచితంగా పోరాడి విజయం సాధించిన దాని గుర్తుగా ప్రతిసంవత్సరం కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటాము. ఆ కార్గిల్ యుద్ధంలో నగరంలోని ఉర్సు ప్రాంతానికి చెందిన జవాన్ మాడిశెట్టి సతీష్ వీరమరణం చెందాడు. విజయ్ దివస్ సందర్భంగా శనివారం ఉర్సు సీఆర్పీ సెంటర్ వద్ద గల వీరజవాన్ సతీష్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, కౌన్సిల్ మెంబర్ ఆకుతోట రాజు, మండల ప్రధాన కార్యదర్శి వంచనగిరి రాజ్ కుమార్, మందాటి సందీప్, బిజెపి నాయకులు మాచర్ల చిన్నారావు, రాయబారం కుమారస్వామి, కారంపొడి ఉమేష్, బోడకుంట్ల శివకుమార్, తాటిపాముల శరత్, చెరుకు శ్రీనివాస్, రఘునాథ్, సాకేత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగుల వితంతువులకు పెంచుతామన్న ఆసరా పింఛన్లను వెంటనే పెంచి అమలు చేయాలి

**– ఎంఎస్పీ జాతీయ నాయకులు – వంగూరి ఆనందరావు మాదిగ వరంగల్ జిల్లా ఇంచార్జ్**



**రాయపర్తి జూలై 26 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పెంచి ఇస్తామన్న వికలాంగుల వృద్ధుల వితంతువుల ఆసరా, పింఛిందారుల పెన్షన్ వెంటనే రాష్ట్రంలో అమలు చేయాలి అని వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి కోరారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్పి మహాసభ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆసరా పెంచిందారుల మహాసభ ఎంఎస్పి రాయపర్తి మండల కో ఇన్చార్జి వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాది ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 45 లక్షల మంది గా ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెంచి ఇస్తామన్న పెన్సిల్ను అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వకపోవటం సరి అయినది కాదని అదేవిధంగా పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు ఆ రాష్ట్రంలో వృద్ధులకు వితంతువులకు ఆసరాపించిందారులకు పెన్షన్లను పెంచి ఇవ్వటం జరుగుతుందని అదేవిధంగా కండరాల నరహాల బలహీనతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్ అమలు చేస్తున్నాడని ఈ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచి ఇస్తామన్న పెన్షన్లు మాత్రం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు ఈనెల 29వ తేదీన మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమాల రథసారథి మందకృష్ణ మాదిగ వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు వృద్ధుల వితంతుల వికలాంగుల ఆసరా పెంచిందారుల జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఈ మహాసభ 100 ఫీట్ల రోడ్డు ప్రాంతంలోని శుభం గార్డెన్ ఫంక్షనాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ఆసరా పెంచిందారులు వికలాంగులు వృద్ధులు, వితంతువులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు నేడు మండల కేంద్రంలో జరిగిన వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆసరాపించిందార్ల మహాసభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు శ్రీధర్ అయిత కొమరయ్య చిర్ర ఎల్లయ్య ఎల్లమ్మ కుంట మైసమ్మ ఐత కొమరమ్మ తాటికాయల యాకమ్మ యాకోబ్బి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యమా నీ అడ్రస్ ఎక్కడ?
## కానరానీ పరిసరాల పరిశుభ్రత

- గ్రామపంచాయతీ చుట్టే దట్టంగా పెరుగుతున్న గడ్డి,
- సిబ్బంది ఉన్నా చర్యలు సున్నా
- పరిసరాల పరిశుభ్రత ఎక్కడ? ఎక్కడ చూసినా రాళ్ల కుప్పలు, ఇసుక దిబ్బలు, అడ్డదిడ్డంగా గడ్డి , మట్టి,ఇటుకలు
- వీధుల్లో నీటి నిలువలు, కాలువలు
- నిల్వ ఉన్న నీళ్లలో దోమలు ఈగలు గుడ్లు పెట్టి
- దోమల ఈగల స్వైర విహారం
- కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ వేసిన జాడే లేదు.
- పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది
- భారీగా కురుస్తున్న వర్షాలు
- సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం
- వీధులు శుభ్రం చేసి పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలని గ్రామస్తుల ఆవేదన







**రాయపర్తి జూలై 26 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలో 40 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద మండలం రాయపర్తి. ఈ గ్రామపంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య లోపంతో ప్రజలు బాధలు పడుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో భారీగా వర్షాలు కురవడం వలన దోమలు ఈగల వలన కాల్వలలో, ఇళ్లల్లో, వీధులలో వర్షపు నీరు చేరి నిలువ ఉన్నచోట దోమలు ఈగలు చేరి వ్యాధులు సంక్రమించక ముందే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఈ సీజన్లో మలేరియా, టైఫాయిడ్ , డయేరియా, చికెన్ గునియా, డెంగ్యూ, అతిసారం, వైరల్ ఫీవర్లు లాంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న కనీస అవగాహన కార్యక్రమాలు చేపట్టకుండా, నీటి నిలువలు లేకుండా చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడుతొలగించవలసిన గ్రామపంచాయతీలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రాయపర్తి మండల కేంద్రము గ్రామపంచాయతీ పరిధిలోని వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే నిలువ ఉంటూ రోడ్లపై నీళ్లు నిలువ ఉండి రోడ్లపైనే చెత్త చెదారం రాళ్లు ,రప్పలు, పెంకులు, ఇటికలు ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈ వర్షాల వలన దోమలు ఈగలు చేరి పరిసరాలు దెబ్బతింటాయని పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పెంపొందించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామపంచాయతీ అధికారి సిబ్బంది వెంటనే స్పందించి మండల కేంద్రంలోని చుట్టూ వీధులలో ఉన్న పరిసరాలను పరిశీలించి వ్యాధులు దరిచేరకుండా ఎప్పటి చెత్తను అప్పుడే తొలగిస్తే ప్రజలకు ఇబ్బందులు కలగవని అనారోగ్యాలు ప్రబలకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాలువలలో మందులు స్ప్రే చేయించాలని, ఫాగింగ్ చేయించాలని పాడుబడిన గోడలను తొలగించాలని, నీటిని క్లోరినేషన్ చేయించాలని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉంటూ గ్రామాలలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని రోగాలపై అవగాహన కలిగించి సరైన మందులు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మండల కేంద్రమైన రాయపర్తి గ్రామపంచాయతీ చుట్టూ గడ్డి పెరిగి వీధుల్లో రాళ్ళ కుప్పలు పలు మట్టి దిబ్బలు ఇసుక, కంకర ఇటుక పెల్లలు వేసి ఉన్న చూసి చూడనట్టుగా కార్యదర్శి సిబ్బంది ఉంటున్నారని గ్రామపంచాయతీ చుట్టే ఇలా గడ్డి పెరిగి ఉంటే కాలువల్లో నీరూ నిలుస్తూ ఉంటే చర్యలు తీసుకోవలసిన కార్యదర్శి ఏం చేస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంటనే గ్రామపంచాయతీ ఉన్న పరిస్థితిని గమనించి రోడ్డుపైన ఉన్న రాళ్లూరప్పలను కంకరను ఇటుకలను మట్టీ చెత్తాచెదారాలను తొలగించి ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కీటక జంట వ్యాధులు రాకుండా చూసుకోవాలని రాయపర్తి మండల కేంద్రాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

## ఏరువాక సాగుబడిపై రైతులకు అవగాహన సదస్సు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సారంగం**





**రాయపర్తి జులై 26 ప్రజాజ్యోతి :** మండలంలోని మురిపిరాల గ్రామంలో ఏరువాక సాగు బడి కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు వ్యవసాయ అధికారులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, సాగు చేసే రైతులు పచ్చిరొట్ట, పెసర, జీలుగు పైరుగా వేసి పూత దశలో ఉండగా కలియ దున్ను కోవాలని, నాటు వేసిన మూడు నుండి నాలుగు రోజులు మధ్యకాలంలో కలుపు యాజమాన్యం కోసం పిట్ల క్లోర్ 600 మిల్లీలీటర్లు, ఇసుకలో కలిపి చల్లుకోవాలని, ప్రత్తి సాగు చేసే రైతులు బాసర ఎవరైనా ఒక బస్తా డిఏపి ఏదైనా కాంప్లెక్స్ ఎకరాకు విత్తిన 20 రోజుల్లోపు పదనుల్లో వేసుకోవాలని, 20,40,60 ,80 రోజులకి నాలుగు దఫాలుగా యూరీయా 25 కిలోల నుండి 30 కిలోల పోటాష్ కలిపి వేసుకోవాలని, పత్తిలో కలుపు నివారణకు పోప క్విజ పాప్ ఎకరాకు 250 మిల్లీలు పిచికారి చేసుకోవాలని, పత్తిలో రసం పీల్చే పురుగుల కోసం నీలి పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8 నుండి 10 చొప్పున వాడాలని, రైతులు ఘన రూపంలో సాంప్రదాయంగా లభించు రసాయనిక ఎరువులు డి ఏ పి, యూరియా మొక్కల వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా 20 నుండి 40% మాత్రమే ఉన్నందున వీటికి బదులు ద్రవ రూపంలో లభించు నానో డిఏపి నానో యూరియా వివిధ పంటలపై పిచికారి ద్వారా వాడినచో మొక్కల వినియోగ సామర్థ్యం ఆకుల ద్వారా చాలా ఎక్కువగా ఉంటుందని, కావున రైతు సోదరీ సోదరీమణులు దిక్కులో వేసుకునే సాంప్రదాయ రసానిక ఎరువులు డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులు ఎస్ ఎస్ పి యూరియా దిక్కులో సిఫారసు చేసిన మేరకే వాడుకోవాలని, తరువాత పై పాటు వాడే సంప్రదాయ ఎరువులకు బదులుగా ద్రవ రూపంలో లభించు నానో యూరియా ప్లస్ నానో డిఏపి పంట పెరుగుదల దశలో మొలకెత్తిన 30 35 రోజులలో ఎకరాకు అర లీటర్ చొప్పున సరిపడా నీటిలో కలుపుకొని పంట ఆకులపై పిచికరి చేయాలని, దీనివలన సాంప్రదాయ ఎరువుల అవసరాన్ని 50 శాతం వరకు తగ్గించుకోవచ్చని, నానో డి ఏ పి, నానో యూరియా బెట్ట పరిస్థితుల్లోనూ జాలి పట్టిన సమయంలోను కూడా పంటపై పిచికారి చేసిన ఆకుల రంధ్రాల ద్వారా పంట తీసుకొని అధిక దిగుబడి కి దోహబడతాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి,డాక్టర్ నాగభూషణం కోఆర్డినేటర్ డి ఏ ఏ టి టి సి వరంగల్ సైంటిస్ట్, కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రత, న్యూట్రిషనల్ మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి సారంగం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఏవో వీరభద్రం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

**మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, బిజెపి నాయకులు కర్నే రవీందర్**



**వరంగల్ సిటీ, జూలై 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరూ వారి పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు, మదర్ తెరిసా స్కూల్ కాస్పాండెంట్ గౌరీ శంకర్ మరియు ప్రిన్సిపాల్ జ్యోతి, 41 డివిజన్ బిజెపి అధ్యక్షులు కర్నె వాసుదేవ్, కాలనీ పెద్దలు సత్యనారాయణ, వలుపదాసు కృష్ణ, ధర్మపురి రాజ గోవింద్, పోలోజు భాస్కర చారి, గుమ్మడవెల్లి గణేష్ శర్మ, పెల్లి ప్రభుదాస్, ఎల్లయ్య, కాలనీ మహిళలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో అలుమ్ని మీట్, సిల్వర్ జూబ్లీ సంబురాలు

**– ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు**






**హసన్ పర్తి,జులై -26(ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో "అలుమ్ని మీట్ & సిల్వర్ జూబ్లీ బ్యాచ్ (2000)" రీయూనియన్ శనివారం ఘనంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా 2000 బ్యాచ్‌కు చెందిన 200 మంది సహా 320 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని కిట్స్‌వా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు సి. శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి.సతీష్‌కుమార్ పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇప్పటివరకు 2.7 కోట్లు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఇఇఇ విభాగం పూర్వ విద్యార్థి వై.జగన్ రెడ్డి 2 కోట్ల విలువైన అధునాతన ల్యాబ్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్‌గా ఎల్కతుర్తి కమిటీ

- హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి వేరుగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ
- హర్ష వ్యక్తం చేస్తున్న రైతులు స్థానిక మండల ప్రజలు
- మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి



**ఎల్కతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి రూపురేఖలు మారుస్తున్న హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు అని అన్నారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రసేనరెడ్డి శనివారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎల్కతుర్తి హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధ మండలంగా ఉండేదని హుజురాబాద్ దూరం ఉండడంతో రైతులు ఇబ్బంది పడేవారని తెలిపారు ఇక రైతులకు ఇబ్బంది లేకుండా భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాలను వేరుగా చేసి రెండు మండలాలను నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ గా ఎల్కతుర్తిని మంజూరు చేస్తూ జీవో జారీ చేయడానికి కృషి చేసినటువంటి మంత్రికి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు

**– పలుమార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**హసన్ పర్తి, జూలై 26 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సుధాన్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్సీ కాలనీ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పార్లమెంటు సమావేశాల్లో "లంబాడి భాష"ను అధికార భాషగా ప్రకటించాలి..!

**– నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబయ్య నాయక్**



**సంగెం, జూలై 26 (ప్రజాజ్యోతి) :** పార్లమెంటు సమావేశాల్లో లంబాడి భాషను అధికార భాషగా ప్రకటించాలని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబయ్య నాయక్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబయ్య నాయక్‌మాట్లాడుతూ...లంబాడి భాష మాట్లాడే ప్రజలు అన్ని దేశాలలో పాకిస్తాన్ సౌదీ ప్రపంచ దేశాలలో అన్ని భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారని తెలిపారు. ఆ "సున్న"మారితే ప్రపంచ దేశాలు ఆర్థిక వ్యవస్థ మారుతుందని అన్నారు. అన్ని దేశాలలో జెండా వద్దు ప్రతి ఇంటికి తాళం బుర్ర కావాలి అని, అప్పుడే ఆర్థిక అభివృద్ధి చెందుతుందని తెలిపారు. హాత్ మే లక్డి జబ్బ పర్గాన్ జగత్ సారీ హాచో జగత్ సారీ అన్నారు. పార్లమెంటులో లంబాడి ఆర్యభాష ఎరుకల భాష చేయాలని ఈ భాషలను అధికార భాషగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ భాషలను అధికారికంగా ప్రకటించకపోతే లంబాడి భాషా మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## సిపిఐ పార్టీ రాయపర్తి మండల కార్యదర్శిగా బొట్ల శ్రీనివాస్



**రాయపర్తి జూలై 26 ప్రజా జ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ రాయపర్తి నాల్గవ మండల మహాసభ రాయపర్తి మండల కేంద్రంలో గురువారం జరుగగా ఈ మహాసభలో మండల కార్యదర్శిగా బొట్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొట్ల శ్రీనివాస్ గత 15 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో పని చేస్తున్నారు. అలాగే ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులుగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శిగా, సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నారు శ్రీనివాస్ చేస్తున్న కృషిని గుర్తించి సిపిఐ జిల్లా నాయకత్వం జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నదని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ ని ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్కే బాష్మియా జిల్లా సమితి సభ్యులు గాజు యాకయ్య లకు ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్రం బిసి రిజర్వేషన్ ఆమోదించాలి!

**సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్**

**బిజెపి నేతలు బిల్లుకు మద్దతు ఇచ్చే చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



తుంగతుర్తి, జులై 26(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టు గానే 42% రిజర్వేషన్లను రూపొందించి రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిందని, అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలిపే పార్లమెంట్లో ఆమోదించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శనివారం ఆయన తుంగతుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ... విద్య ఉద్యోగం లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించే మంచి ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం పొందేలా రాష్ట్ర బిజెపి నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదం చేసి కేంద్రానికి పంపింది అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎంతసేపు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం కాదని చిత్తశుద్ధి ఉంటే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇటీవలనే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపడంతో పాటు స్థానిక సంస్థల బీసీ కులగలతో పాటు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న చిల్లర మాటలను కట్టిపెట్టి బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ పై అసత్య ప్రచారాలు చేస్తే ఖబర్దార్

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించుకోవద్దు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి**

మల్లేపల్లి, జులై 26,(ప్రజాజ్యోతి): దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పై సోషల్ మీడియాలో, వివిధ పత్రికల్లో వచ్చిన విషయాలను ఖండిస్తున్నట్లు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాగ్రి,ఫర్నిచర్,ఏసీలు కుర్చీలు, సోఫా సెట్ ఆఖరికి బాత్రూంలో సబ్బు పెట్టే ను కూడా వదలకుండా వారు ఎత్తుకొని పోయారనీ , వాటిపై దొంగతనాలు చేశారనీ పోలీస్ స్టేషన్లో కూడా అధికారులు ఫిర్యాదు చేశారనీ తెలిపారు.క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సామాగ్రి తీసుకోపోవడంతోనే రీన్నోవేషన్ చేయించారని వారు తెలిపారు. ఇది వారి వ్యక్తిగత ఇల్లు కాదని, క్యాంపు కార్యాలయంలో వసతులు ఏర్పాటు చేయడం కూడా తప్పేనా అని వారు ప్రశ్నించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి దేవరకొండలో సొంత ఇల్లు కలదు అని యూట్యూబ్ ఛానల్ లో వచ్చిన వార్త అవాస్తవం ఏక్కడ ఇల్లు ఉందో చూపెట్టాల్సిందిగా కోరుతున్నాము. అలాగే పలు చానల్లో ఎమ్మెల్యే గారికి తన ఇంటికి రీన్నోవేషన్ చేపిస్తున్నారని చెబుతున్నారు ఎమ్మెల్యే గారు క్యాంపు కార్యాలయానికి రీన్నోవేషన్ చేపించుకున్నారు.అలాగే గతంలో అక్కడ నిర్మాణాల్లో పలు లోపాలు ఉండడం వల్ల రీ కన్స్ట్రక్షన్ చేయడం జరిగింది. దీనిపై టిఆర్ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం తగదు.టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో వర్షం వస్తే ఉండలేని పరిస్థితిలో ఉందని వారు తెలిపారు.దొంగతనాలు చేసిన వాళ్లు కూడా మాట్లాడడం విడ్డూరమని వారు అన్నారు.ఎమ్మెల్యే గారిపై సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వారు ఖబర్దార్ అని వారు హెచ్చరించారు. బాలు నాయక్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించుకోవద్దని వారు హెచ్చరించారు.



## సత్యనారాయణ దేవాలయంలో 29న ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు

నాగార్జునసాగర్ జులై 26 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈనెల 29న శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ అర్చకులు రాదయ్యచార్యులు, వెంకట కృష్ణమాచార్యులు తెలిపారు. శ్రావణ మంగళవారం రోజున గోదా తిరు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు తోపాటు కలశ స్థాపన,108 మంది ముత్తైదువులతో లక్ష కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణం,విష్ణు సహస్ర పారాయణం,లక్ష్మి అష్టోత్తర పారాయణం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఎరుపు లేదా పసుపు రంగు దుస్తులను ధరించి దేవాలయానికి రావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.




## జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలి

- **చదువుతోపాటు క్రీడలు, స్విమ్మింగ్ రన్నింగ్ తదితర అంశాలపై దృష్టి సారించాలి**
- **అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి**
- **లక్ష్య సాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ జులై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. చదువుతోపాటు క్రీడలు, స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి



విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతో పాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతే కాక రన్నింగ్ స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని, అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్య సాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువుకునేందుకు జిల్లా




కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు అయినా నాటాలి

చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి

చిట్యాలలో మొక్కలు నాటిన బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి

చిట్యాల జులై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 సంవత్సరాల మోడీ పాలన సందర్భంగా పూర్తయిన



సందర్భంగా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల హైస్కూల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ హాజరై మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు నాటాలి, నాటిన ప్రతి చెట్టును సంరక్షిస్తూ కాపాడాలి, అని అన్నారు. మోడీ యొక్క 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసినట్టు అదేవిధంగా వ్యవసాయ రంగానికి వైద్య రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పేదవారికి పక్కా గృహ నిర్మాణం చేపట్టే విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి గొప్ప ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్, , బిజెపి జిల్లా కౌన్సిల్ మె%శీ%బర్ కూరెల్ల శ్రీను, బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు పల్లె వెంకన్న గౌడ్, జయ్యారపు రామకృష్ణ, గంజి గోవర్ధన్, బీజేపీ చిట్యాల నాయకులు కన్నెబోయిన మురళి, తీగల శివ, కంభంపాటి సతీష్, పాలకూరి వెంకటేష్, తో పాటుగా హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఆసుపత్రి ఉచితంగా అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కార్మికులకు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

భువనగిరి, జులై 26(ప్రజాజ్యోతి): భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం,నందు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎ,భాస్కర రావు ఆధ్వర్యంలో మరియు మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం,సమక్షంలో ఆర్కే హాస్పిటల్ మరియు కామినేని,హాస్పిటల్ వారి యొక్క చావా ఫౌండేషన్ తరఫున పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ప్రతినిత్యం ప్రజల కొరకు ప్రజల ఆరోగ్యం గురించి వారి యొక్క ఆరోగ్యాన్ని పనంగా పెట్టి ప్రజలకు,సేవ చేసి పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుటలో కార్మికులు ముందు వరుసలో ఉంటున్నారని,అదేవిధంగా భువనగిరి పట్టణాన్ని ప్రతిరోజు కూడా,పరిశుభ్రంగా ఉంచి అన్ని రకాలైనటువంటీ కార్యక్రమాల్లో పాల్గొని మరియు ప్రజలను భాగస్వా





ములుగా,చేసుకొని పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా మనమంతా ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి పద్ధతులు పాటించాలి అనే విషయాన్ని మరియు అదేవిధంగా ఆరోగ్యపరంగా కార్మికులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాన్ని తెలియజేయడంతో పాటు పురపాలక సంఘ కార్యాల యము వారికి వారి ఆరోగ్యం గురించి హెల్త్ క్యాంపులు కండక్ట్,చేస్తూ వారి యొక్క జనరల్ హెల్త్ చెకప్ చేపిస్తూ వారికి కావలసిన టువంటి మందులను అదేవిధంగా ఆరోగ్యకరమై నటువంటి జాగ్రత్తలు టెస్టులను ఇందులో ప్రత్యేకంగా ఈసీజీ,టుడి ఈకో, బి,ఎం,డి,షుగర్ మరియు బ్లడ్ వంటి అన్ని రకాల చేపించి, ఆర్థోపెడిషియన్,గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్లందరూ కార్మికులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారి యొక్క ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తెలిపి మందులు అందజేయడం జరిగింది. మరియు కార్మికుల యొక్క ఆరోగ్యాలపై శ్రద్ధ వహించి వారిని కాపాడుకొని మన పట్టణాన్ని,పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలందరూ వారికి సహకరించి వారిని జాగ్రత్తగా చూసుకుని మన పట్టణాన్ని పరిశుభ్రతలకు ముందు ఉంచాలని తెలియ జేశారు.ఇటి కార్యక్రమంలో అధికారులు,డాక్టర్లు,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యూరియాను ఇండస్ట్రీకి వాడితే కఠిన చర్యలు తప్పవు

**సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ జులై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు



కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సంయుక్తంగా హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా, హైదరాబాద్ – విజయవాడ రహదారిపై వెలిమినేడు వద్ద ఉన్న యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని, అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని, ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటి పై పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ



యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాసం

చింతపల్లి జూలై 26(ప్రజాజ్యోతి) చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఇదే గ్రామానికి చెందిన పడాల అక్రమ్ మాదవిల కుమారుడు శశివరుణ్ కి అంగన్వాడీ సూపర్వైజర్ సుగుణ,టీచర్ మమత తో కలిసి బాలునికి అక్షరాబ్యాసం నిర్వహించారు.అనంతరం సూపర్వేజర్ సుగుణ మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రాలే చిన్నారులకు భవిష్యత్తుకి పునాది అని.ఆటపాటలతో పాటు విద్యను కూడ చిన్నారులకు అర్థమయ్యే విధంగా టీచర్స్ బోధిస్తారని,మంచి పోషకహరాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వేజర్ సుగుణ,టీచర్ మమత,ఆయ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## – కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ





**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 40 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేసిన మనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇందలవాయి గ్రామంలోనీ గ్రామ సచివాలయంలో శనివారం లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోత్కూరి నవీన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి గారు అలాగే ఈనెల 20న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తుంది. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, ఇందల్వాయి మండలంలో 3,030 రేషన్ కార్డులు, ఇందల్వాయి గ్రామంలోనే 300 నూతన రేషన్ కార్డు మంజూరు అయినట్లు మోత్కూరి నవీన్ గౌడ్ తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్క హామీ నెరవేరుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు భరోసా రైతు, రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ వధకాలు అమలు చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, గ్రామ కార్యదర్శి భరత్, కారోబార్ పోచయ్య మాజీ సొసైటీ చైర్మన్ మోచ్చ గోపాల్,మాజీ వైస్ ఎంపీపీ ముత్యాన్న,బైరి రవి, ప్రసాద్, దశరథ్, ప్రవీణ్, శ్రీను,శివ, రేషన్ డీలర్స్, ఉదయ్, ప్రవీణ్ లబ్ధిదారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విస్తారంగా కురుస్తున్న వర్షాలు.. కూలుతున్న పెంకుటిల్లులు..భయాందోళనలో ప్రజలు..



**ఎడపల్లి జూలై 26 (ప్రజాజ్యోతి)** గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు పురాతన నివాస పెంకుటిన్లు పాక్షికంగా దెబ్బతిని, కూలిపోతున్నాయి. వర్షం 24 గంటల పాటు కురవడంతో ప్రజలు తమ ఇళ్లలో నుండి బయటకు వెళ్లలేక పోతున్నారు. వృద్ధులు చిన్నారులు సైతం ఇళ్లల్లోనే తల దాచుకుంటున్నారు. మరోవైపు చల్లని గాలులు వీచడంతో ప్రజలు కొంతమేరకు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తికి చెందిన నివాసపు పెంకుటిల్లు వర్షం తాకడికి శనివారం తెల్లవారుజామున ఇంటి ముందు భాగం పూర్తిగా కూలి ధ్వంసం అయింది. వర్షం ఏకదాటిక కురవడంతో ప్రజలు తమ సొంత పనులపై పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పురాతన నివాసపు ఇళ్లల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి తాసిల్దార్ దత్తాత్రేయ ఎడపల్లి మండల ప్రజలను కోరుతున్నారు..

**ఎడపల్లిలో 48..0 మిల్లీమీటర్ల వర్షపాతం**

గత నాలుగు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎడపల్లి మండలంలో 48. 0.మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎడపల్లి మండల తహసిల్దార్ కార్యాలయ అధికారి (ఏఎస్ఓ) ఇందు తెలిపారు.

### పది ఏళ్ల నిరీక్షణకు తెర

# ప్రజా పాలనలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీ

## – చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి





**రాజంపేట, జూలై 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల, ఆరేపల్లి, శివాయిపల్లి, పొందుర్తి గ్రామాలలో శనివారం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజా పాలనలో భాగంగా పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు ద్వారా నిత్యావసర సరుకులు తక్కువ ధరలకు లభించడం పేదలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తోందని చంద్రకాంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, పింఛన్‌లు వంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి సమర్థవంతంగా అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### భిక్కనూరు ప్రాథమిక

# ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



**బిక్కనూరు జూలై 26 (ప్రజా జ్యోతి)** బికనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ఓపి ,మరియు ప్రసూతి మరియు రక్త నమూనా సేకరణ గది , ఫార్మసి , స్టోర్ రూమ్ , ఇన్ పేషెంట్ విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రి మొత్తం ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు వైద్యాధికారి డాక్టర్ యమీమా ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ మరియు వైద్య సిబ్బందిని ప్రశంసించారు.

### కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో

# రైతులకు యూరియా కొరత లేదు



**కమ్మర్‌పల్లి జులై 26, ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలో కమ్మర్పల్లి, ఉప్లూర్, హస కొత్తూరు కోనసముందర్, కోనాపూర్ సహకార సొసైటీలో సరిపోయేంత రైతులకు యూరియా స్టాక్ అందుబాటులోఉంచామని ఏ ఓ రమ్య శ్రీ తెలిపారు. కావున రైతులుఇబ్బంది లేకుండా ఆధార్ కార్డు మరియు పట్టాపాస్ బుక్ తీసుకొని మీ దగ్గరలోని పి ఎ సి ఎస్ గోదాంనుండి యూరియాతీసుకోగలరు యూరియా కొరత లేదు ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియను సహకార సొసైటీలో రైతులకు అందుబాటులో ప్రభుత్వం సరఫరా చేసిందని రైతులు అదోళానా చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతులు నేరుగా ఆయాగ్రామాల సహకార సొసైటీలోకి వెళ్లి రైతులు యూరియా బస్తాలు తెచ్చుకోవచ్చునివ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలిపారు.

### భారీ వర్షాలకు గాంధారిలో

# వండ్రికల్ వాగు ఉధృతి: రాకపోకలకు అంతరాయం!



**గాంధారి జులై 27(ప్రజాజ్యోతి )** గత రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గాంధారి మండలంలోని వండ్రికల్ వాగు ప్రమాదకరంగా పొంగిపొర్లుతోంది. దీంతో గుర్జల్, వండ్రికల్ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ మార్గమే గాంధారి మండల కేంద్రానికి వెళ్ళడానికి ఏకైక మార్గం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనులపై వెళ్ళాల్సిన వారు సైతం వాగు దాటలేక గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న ఈ పరిస్థితిపై అధికారులు తక్షణమే స్పందించి, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆర్గొండ ప్రధాన రోడ్డుకు వరద రూపం

## – అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన!



**రాజంపేట జూలై 26(ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామంలోని ప్రధాన రహదారి ం కామారెడ్డి నుంచి మెదక్ వైపు వెళ్లే రోడ్డులో చిరు చినుకు పడినా చెరువుగా మారుతోంది. కనీస వర్షం పడినా రోడ్డు పూర్తిగా నీట మునగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు, వాహనదారులు ప్రమాదాల పాలవుతున్నారు. ఈ సమస్యను గ్రామస్థులు గత మూడు సంవత్సరాలుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నాయకులకు కూడా పలు మార్లు తెలిపినా పట్టించుకోకపోవడం బాధాకరమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పనికైనా అధికారుల తలుపు తట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డును మెరుగుపరిచి, నికరనీరు నిల్వ లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు



**భిక్కనూరు జూలై 26 (ప్రజా జ్యోతి)** మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు మండల కేంద్రంలోని గాజులపేట కాలనీకి చెందిన గంగల సిద్దయ్య వర్షం కారణంగా పూర్తిగా కూలిపోయింది. ప్రభుత్వం తమను ఆదుకొని సహాయం అందించాలని సిద్దయ్య వేడుకున్నారు.

# కేజీబీవీ బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం



**రాజంపేట, జూలై 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్టు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు వసతి గృహ పరిసరాల పరిశుభ్రతపై వివరించామని చెప్పారు. హ్యాండ్‌వాష్ వినియోగంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించామని పేర్కొన్నారు. శిబిరంలో మొత్తం 165 మంది బాలికల ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, వివిధ రకాల వైద్య సమస్యలతో ఉన్న 68 మంది విద్యార్థులకు అవసరమైన మందులు అంద జేశామని వెల్లడించారు. అనంతరం ఆరోగ్య నిర్వహణ, శారీరక శ్రమ, పౌష్టికాహారపు అలవాట్లు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ హరీష్, హెడ్మాస్టర్ శ్రీ వాణి, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఆర్‌బీఎస్‌కే ఏఎన్‌ఎం నీరజ, ఫార్మసిస్ట్ స్వప్న పాల్గొన్నారు.

# ప్రమాద పోంచిన బడి పిల్లల భవిష్యత్తు





**భిక్కనూరు జూలై 26 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం జెండా గల్లి లోని సియుపిఎస్ ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉ ందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి తెలిపారు.ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతులు కొనసాగుతున్నాయని, గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షానికి తరగతి గదిలో నీరు నిలవడం కారణంగా అన్ని తరగతులు ఒకే గదిలో బోధించడం జరుగుతుందని,కాస్త వర్షానికే తరగతి గదుల్లో నీరు నిలిచేది.కానీ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి వంటగది పూర్తిగా శిథిలమైపోయి, పాఠశాల భవనం ఏ క్షణంలోనైనా కూలిపోయే విధంగా ఉందని వీలైనంత త్వరగా పాఠశాల ని వేరే చోటికి తరలించి, విద్యార్థులకు విద్యార్థులకు తరగతులు నిర్వహించే చొరవ తీసుకోవాలని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా వారికి సహకరించాలని, జిల్లా మరియు మండల విద్యావనుల శాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి "ప్రజా జ్యోతి" పత్రిక ద్వారా తెలపడం జరిగింది.

### బాన్సువాడలో కూడా అనర్హులు అయిన

## డబల్ బెడ్ రూం లబ్ధిదారులను వెంటనే తొలగించాలి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 26.** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి అందించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం చేయడం ఎంతో అభినందనీయమని జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు తూప్తి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 11 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బాన్సువాడ నియోజకవర్గంలో పేదవారికి అందించమని గొప్పలు చెప్పుకునే నాయకులు, వారు వారి కార్యకర్తలకు నాయకులు చెప్పిన వారికే అప్పచెప్పడం జరిగింది కాబట్టి బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం బాన్సువాడ నుండే అవినీతి అక్రమాలను వెతికి తీసి అవినీతికి పాల్పడిన అధికారులు రాజకీయ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాన్సువాడ పట్టణంలో బిపిఎల్ కోట కింద లబ్ధిపొందిన లబ్ధిదారులు ఒక్కొక్కరు మూడుసార్లు ఇండ్ల స్థలాలు పొందినప్పటికీ వారికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం మన బాన్సువాడలోనే ఉన్నాయి. నిజమైన పేదవారికి అందించే ఇండ్లను అక్రమార్కులకు కట్టబెట్టడం సమంజసం కాదని, ఇప్పటికైనా అన్హరులకు కేటాయించిన ఇండ్లను ప్రభుత్వం జప్తు చేసుకొని నిజమైన పేదవారికి అందించాలన్నారు.


# లాబానా సమాజ్: రిజర్వేషన్ల కోసం 'చలో ఢిల్లీ' యాత్ర ప్రారంభం

## – లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్




**గాంధారి జులై 27(ప్రజాజ్యోతి)** రిజర్వేషన్ల సాధన కోసం "లాబానా సమాజ్" ఢిల్లీకి "చలో ఢిల్లీ, చలో పార్లమెంట్" నినాదంతో బయలుదేరడం జరిగిందని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ యాత్ర తెలంగాణలోని గాంధారి మండల కేంద్రం నుండి శనివారం రోజు లాబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ యాత్రకు ఎంపీ సురేష్ షెట్కార్, ఎంపీ అరవింద్ ధర్మపురిల సహకారంతో అనుమతి లభించిందని ఆయన తెలిపారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్, పైడి ఎల్లారెడ్డిల మద్దతుతో, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి తమ విన్నపాలను తెలియజేయడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ యాత్రలో మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, నర్సింగ్ ప్రెసిడెంట్, మండల్ లాబానా యూత్, ముఖ్య నాయకులు, అలాగే గాంధారి, లింగంపేట్, బాన్సువాడ, వర్ని సహా తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి తండాలకు సంబంధించిన నాయకులు పాల్గొంటున్నారు ఆయన తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్ సమస్య తీరింది



**సదాశివనగర్ జూలై 26 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని మోడేగా%శీ% గ్రామంలో 25 కేవి ట్రాన్స్ఫార్మర్ తో తరచూ విద్యుత్ సమస్య ఏర్పడుతుండేది. గ్రామస్తులు సమస్యను విద్యుత్ అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించిన అధికారులు కొత్త ట్రాన్స్ఫార్మర్ను బిగించారు. సమస్యను తీర్చినందుకు విద్యుత్ అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు

### రాజనరసింహకు
## తనయుడు దామోదర నివాళులు



అందోలు, జూలై 26, (ప్రజాజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసన సభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా వారి తనయుడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని వారి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజనర్సింహ అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను, ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తన తండ్రి చేసిన కృషిని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్మరించుకున్నారు. అందోల్ నియోజక వర్గం నుండి 1967, 1972, 1978 శాసన సభ్యులు గా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కీ సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### గ్రామానికి వైకుంఠరథం వితరణ



మనోహరాబాద్, జులై 26 ( ప్రజా జ్యోతి) గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచి శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వైకుంఠ రథం, విధి దీపాలు, రోడ్లు, సీసీ కెమెరాలు తన సొంత ఖర్చుతో చేస్తునన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ పెద్దలు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు ఎలక్షన్ రెడ్డి, నర్సింలు, సత్యనారాయణ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

– రాకేష్ శర్మ పంతులు



చిన్నకోడూరు ప్రజాజ్యోతి జులై 26 మండల కేంద్రంలో ఉన్న శ్రీ శేరిపల్లి హనుమాన్ ఆలయంలో శ్రావణమాస పూజలు నిర్వహించారు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పతి మంగళవారం. శనివారాలలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

### – మనోరాబాద్ మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్



మనోహరాబాద్, జులై 26 ( ప్రజా జ్యోతి ) అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మనోరాబాద్ మండలంలో సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారినిత్యానంద్ సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా పర్యవేక్షణను బలోపేతం





మనోహరాబాద్, జులై 26( ప్రజా జ్యోతి ) విద్య పర్యవేక్షణ ను బలోపేతంచేయడానికి , నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి సంబంధిత ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మనోహరాబాద్ మండలం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ పాఠశాల నిర్వహణ తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు %ఖీూచీ% శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం: ఎస్సై మహేష్




సిర్గాపూర్ జూలై 26(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, చుట్టుపక్కల ప్రాంతాలల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి.మహేష్ హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా వాగులు, కాలువలు, చెరువులు, ట్యాంకులు మరియు లోతట్టు ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లవద్దని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు నీరు నిలిచే ప్రాంతాల్లోకి వెళ్లవద్దని ఆయన అన్నారు. నీటి ప్రభావం అధికంగా ఉన్నా కాలువలు దాటే ప్రయత్నం చెయ్యకూడదని, నీటి ప్రభావం అధికంగా ప్రవహిస్తోంది, కాబట్టి ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశం ఉందన్నారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని వర్షం వల్ల విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. అత్యవసర సహాయం కొరకు వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై మహేష్ ప్రజలకు సూచించారు. పిల్లలను ఆట ఆడుకోవడానికి నీటి ప్రదేశాలకు వెళ్లనివ్వవద్దని ఆయన కోరారు. శిథిలావస్థలో ఉన్న మరియు పాత భవనాల్లో నివసించవద్దని, అవసరమైతే సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని ఎస్సై సూచించారు. ప్రజలకు ఏదైనా సహాయం అవసరమైతే పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఎస్సై మహేష్ అన్నారు.

### వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి







రాయికోడ్ జూలై 26 (ప్రజా జ్యోతి) వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుస్నూర్ వాగు లెవెల్ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుండడంతో శనివారం ఎస్సై తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎప్పుడైనా బ్రిడ్జి కూలిపోయే పరిస్థితి ఉన్నందున ఈ రోడ్డున ప్రయాణించే వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గాలని ఎంచుకోవాలని సూచించారు. రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు వాగు, వంకలు ఉప్పొంగినప్పుడు రైతులు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. అత్యవసరం పరిస్థితులలో 100 కాల్ కు గాని 8712661852 కు చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని అన్నారు.

### పత్తి పంట రక్షణకు చర్యలు తీసుకోవాలి

– ఏఓ మేహన్



తొగుట జూలై 26( ప్రజా జ్యోతి): మండలం పరిధిలోని బండారుపల్లి గ్రామంలో పత్తి పంటను ఏఓ మేహన్ సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ అదిక వర్షాల నేపద్యంలో రైతు సోదరులకు పంట కాపాడు కోవడానికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది ,ముఖ్యంగా పత్తి మరియు మొక్కజొన్న పంటలో అధికంగా నిల్వ ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న కాల్వలు ఏర్పరచు కోవాలి ,పత్తి పంటలో వేరు ప్రాంతం లో నల్లగా మారినచో 3 గ్రా కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందు వేరు మొదలల్లో పడే విదంగా వర్షాలు తగ్గముఖం పట్టక పిచికారీ చేయాలి ,పంట కు అధిక బలం చేకూర డానికి ఎకరాకు 25 కేజీ యూరియా లేదా నానో యూరియా లీ నీటికి 2.5మి లీ మరియు 15 కేజీ పోటాష్ వర్షాలు తగ్గ ముఖం పట్టక వాడుకోవాలి లేదా 19:19:19 అనే ఫర్టిలైజర్ 1 లీ నీటికి 10 గ్రా వర్షాలు తగ్గ ముఖం పట్టక పిచికారీ చేయాలి,వరి పంటలో మొగి పురుగు ఉధృతి అరికట్ట డానికి ఎకరా నారుమడిలో 1కేజీ కార్బోఫురన్ గులికలు వాడాలి ,ప్రధాన పోలం లో అయితే ఎకరాకు 10 కేజీ లు వర్షాలు తగ్గ ముఖం పట్టక వాడాలి ,ఇట్టి కార్యక్రంలో వ్యవసాయ అధికారి మోహన్ ,విస్తరణ అధికారి నాగార్జున్ రైతు చెప్యాల రాజు మొ పాల్గొన్నారు

# భారమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- అమాంతం పెరిగిన ఇసుక, రాయి, ఇటుక దరులు
- ప్రతి ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వం ఉచితంగా ఇస్తామన్న 40 టన్నుల ఇసుక ఊసే లేదు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటామన్న చర్యలు శూన్యం
- ధరల నియంత్రణ లో ప్రభుత్వ యంత్రాంగం విఫలం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వెనకడుగు వేస్తున్న లబ్ధిదారులు



అందోలు, జూలై 24, (ప్రజా జ్యోతి): ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక, రాయి, సిమెంటు, ఇటుక, సలాక తదితర వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భారంగా మారింది. రాష్ట్రంలో అన్నిచోట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో ఒకసారిగా పెరిగిన డిమాండ్ కి సరిపడిన సప్లై లేక ఇసుక, రాయి, ఇటుక, సిమెంట్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇంటి నిర్మాణానికి అవసరమైన దొడ్డు ఇసుక గతంలో రూ. 1300 నుడి 1400 గా ఉండగా, పెరిగిన డిమాండ్ దృశ్యా రూ. 2400 నుడి 2800 వరకు అమ్ముడుపోతోంది. ఒక సిమెంట్ బస్తా ధర గతంలో రూ.330 కాగా ప్రస్తుతం 380 నుండి 400 కు పెరిగింది. బేస్మెంట్ కు అవసరమైన రాయి కంకర ధరలు కూడా రెట్టింపు అయ్యాయి. మేస్త్రీలు, లేబర్ల కొరత ఇంటి నిర్మాణ ఖర్చులు అమాంతంగా పెరిగేలా చేసింది. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే 40టన్నుల ఇసుక ఉచితంగా అందిస్తుందని ప్రచారం జరిగినా ఆచరణ లో సాధ్యపడడం లేదు. ధరల కట్టడికై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పలు సందర్భాల్లో స్వయంగా సీఎం, మంత్రులు చెప్పినప్పటికీ ఆ విషయంలో ముందడుగు పడకపోవడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పెరిగిన ధరలతో ఇంటి నిర్మాణ ఖర్చులు భరించలేక లబోదిబోమంటున్నారు. ఇంకా పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పెరిగిన ధరల దృశ్యా నిర్మాణ పనులు చేపట్టక పోవడమే మంచిదని భావిస్తూ వెనకడుగు వేస్తున్నారు.

**12 నుండి 14 లక్షలు అవుతున్న నిర్మాణ వ్యయం**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుండగా ఇంటి నిర్మాణం పూర్తవడానికి మరో 7 నుండి 9 లక్షలు అదనంగా ఖర్చవుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు వివిధ దశల్లో కొనసాగుతున్న పనులు నిర్మాణ ఖర్చులు భరించలేక ఆపేశారు. ప్రభుత్వం ధరలు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక, రాయి వంటి వస్తువులు తెచ్చుకోవడానికి అధిక ధరలు చెల్లించినప్పటికీ వారం నుంచి పది రోజులు వేచి ఉండాల్సి వస్తుంది. తద్వారా నిర్మాణ పనులు సకాలంలో జరగడం లేదు. నిర్మాణ పనులు జరిపించడానికి అప్పులు చేయాల్సి వస్తుంది.

**ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణం అందజేయాలి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వ్యయం భరించలేనిదిగా మారుతుండడంతో లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహకారం పెంచాలనే విన్నపాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయంతో పాటు మరో ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందించాలని కోరుతున్నారు. ఇప్పటికే మొదలైన ఇంటి నిర్మాణ పనులు పూర్తి అవ్వాలంటే ప్రభుత్వం తప్పనిసరిగా ఏదో ఓ విధంగా సాయం చేయాలనే డిమాండ్లు లబ్ధిదారుల నుండి వ్యక్తం అవుతున్నాయి.

**40 టన్నుల ఇసుక లేదా ఒక లక్ష రూపాయలు అందించాలి**

ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తామన్న 40 టన్నుల ఇసుక ను వెంటనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందేలా చేయాలని కోరుతున్నారు. 40 టన్నుల ఇసుకను అందించలేని పక్షంలో ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయానికి మరో లక్ష రూపాయలు అదనంగా చెల్లించాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు. పెరిగిన ఇంటి నిర్మాణ వ్యయం పేదలకు భరించలేనిదిగా మారుతున్నదని పరిస్థితుల్లో మార్పు లేకుంటే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితులు తలెత్తుతాయని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. వివిధ దశల్లో ఆగిన పనులు పూర్తవ్వాలన్నా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అప్పుల పాలు కాకూడదన్నా, ఇందిరమ్మ ఇల్లు మంజూరై పెరిగిన ధరల దృశ్య ఇంటి నిర్మాణం చేపట్టలేక వెనక అడుగు వేస్తున్న లబ్ధిదారులు పనులు ప్రారంభించాలన్నా ప్రభుత్వం చొరవ తీసుకోక తప్పదు. 40 టన్నుల ఇసుక లేదా ఒక లక్ష రూపాయల అదనపు సహాయం తో పాటు, ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందించడం ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టే నిరుపేదలను ఆర్థిక ఊబిలో కూరుకుపోకుండా ప్రజా ప్రభుత్వం కాపాడాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు సాహుమహరాజ్

### – డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి – డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు



గజ్వేల్ జులై 26 ప్రజా జ్యోతి భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం, రిజర్వేషన్ల పితామహుడు, తొలి సామాజిక న్యాయోద్యమకారుడు, ఛత్రపతి సాహుజి మహారాజ్ గారి 151 వ సాహుమహరాజ్ జయంతిని గజ్వేల్ లో శనివారం నాడు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి,వేణు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో దళిత, బహుజనులను విముక్తి చేయడానికి సైద్ధాంతికంగా, పాలనాపరంగా మహాత్మ జ్యోతిబాపూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసిన మహనీయుడు ఛత్రపతి సాహుమహారాజ్. 1874 జూన్ 26న జన్మించిన యశ్వంతరావు ఘాట్గేనే ఆ తర్వాత కాలంలో సాహు మహారాజ్‌గా ప్రసిద్ధి చెందాడన్నారు. తను సింహాసనం అధిష్టించే నాటికి తన రాజ్యంలో అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహు బ్రాహ్మణేతరులని ఉన్నత ఉద్యోగాల్లోకి తెస్తే తప్ప వారి సామాజిక హోదాలో, జీవితాల్లో మార్పు రాదని భావించి వారికి స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించి విద్యని ఉద్యమంగా నడిపాడు.ప్రతి గ్రామంలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల నేర్పరచి అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యనందించాడు. పాఠశాలలకు స్వంత భవనాలు ఏర్పడే వరకు గ్రామాల్లోని ఆలయాలను, చావడీలను పాఠశాలలుగా వాడాలనీ, గ్రామంలో ఏ కులస్తులు మెజారిటీగా ఉన్నారో ఆ కులపు వ్యక్తినే ఉపాధ్యాయుడిగా నియమించాడన్నారు. అంబేద్కర్ విదేశాల్లో ఉన్నంత కాలం 'మూక్ నాయక్' పత్రిక నిర్వహణకి సాహు మహారాజ్ ఆర్థిక సహాయం చేశారన్నారు. పితృస్వామ్య, కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాలని గ్రహించిన సాహు మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించి,సంగీతంలో, చిత్రలేఖనంలో, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇప్పించారన్నారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకారవేతనాలు, ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశారన్నారు. 1919 జూన్‌లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది. 1919 జూలై 12న కులాంతర, వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ చట్టం తెచ్చిన కొల్హాపూర్ స్పెషల్ మ్యారేజీ యాక్ట్ – 1918 ప్రకారం ఎందరో యువతీ యువకులు తమకు నచ్చిన భాగస్వామ్యులను ఎన్నుకున్నారన్నారు. విడాకులు మంజూరు చేయడంలో స్త్రీల నిర్ణయానికే ప్రాధాన్యతనిస్తూ 1919 ఆగస్టు 2న ప్రకటించిన విడాకుల చట్టం, స్పెషల్ మ్యారేజీ యాక్ట్ అప్పట్లో దేశంలో సంచలనం సష్టించాయి. 1920 జనవరి 17న జోగిని, దేవదాసీ వ్యస్థను రద్దు చేశారు. ప్రభుత్వం తరపున దేవదాసీల పునరావాసానికి చర్యలు తీసుకున్నారన్నారు. మహారాజుగా అనేక సంస్కరణలు తీసుకొచ్చిన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 1922 మే 6న మరణించారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మండల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కేమహేందర్ చారి



**మోమిన్ పెట్ జులై 26 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల గ్రామ ప్రజలకు తెలపడం జరిగింది రాబోయే రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉంటాయని ఆయన అన్నారు గ్రామంలో ఉన్న ప్రజలు చెరువుల్లోకి చెట్ల కింద ఉండకూడదని జాగ్రత్తగా ఉండాలని పంట పొలాలకి వెళ్లకూడదని అన్నారు కరెంటు స్తంభాల వద్ద ఉండవద్దని తెలిపారు కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదకరమైన ఇళ్లల్లో ఉండకూడదని ఆయన తెలిపారు మండలంలో ప్రతి గ్రామంలో ప్రమాదకరమైన ఇండ్లలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల వద్దకు వెళ్లి వారు చెప్పినట్లయితే వారు మీకు సురక్షితమైన స్థలంలో గ్రామ ప్రజలనుఉంచుతారు అని ఆయన తెలిపారు ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామంలో విలేజ్ సెక్రెటరీలు అందుబాటులో ఉంటారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## వీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

– ఆదివారం విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు



**తాండూర్ జులై 26 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం చంద్ర వంచ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయంలో శనివారం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా నిర్వహించిన హోమం, స్వామివారి పూజ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శ్రీ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ రవిశంకర్ పటేల్, సమతా దంపతులు, సుదర్శన్ రెడ్డి, రుక్మిణమ్మ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, బంధువులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతు తెలిపిన శేరిలింగంపల్లి నాయకులు



**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం కొండాపూర్‌లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేనుకున్నారు. అనంతరం ఆయనకు తాము సంఘీభావం తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు. రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికాముఖంగా ఖండించాలి తమ వైఖరిని చెప్పాలని కానీ ఇలా ఉద్రిక్తతలు సృష్టించేలా దాడులు చేసేలా ప్రేరేపించడం అన్యాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులామంతా సమిష్టిగా పోరాటం చేస్తూ పార్టీకి పూర్వం వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదు

– లింగంపల్లి గ్రామం వెంకట్ రెడ్డి కాలనీవాసులు




**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో వెంకట్ రెడ్డి కాలనీ లింగంపల్లి గ్రామం వెళ్లే దారిలో అక్కడ చెత్త చెదారము వేసి కంపు కొట్టిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. ఇక్కడ స్వచ్ఛ ఆటోలు ఉన్నా వాటిలో వేయ కుండా లింగంపల్లి గ్రామము వాసులు బండ్లపై వెళుతున్న వారు అక్కడ చెత్త వేస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఎక్కడినుండో అటు పోయేవారు కూడా చెత్తను చూసి ఆ చెత్తలో పడస్తున్నారు. అక్కడ త్రాగునీటి సరఫరా చేసే మ్యాన్ హోల్ పైపు యొక్క వాల్ కూడా ఉన్నది ఆ మంచి నీటి వాలుపై కూడా చెత్తాచెదారం వేస్తున్నారు. అందువలన ఈ ప్రదేశంలో పరిశుభ్రముగా ఉంచవలసిన బాధ్యత ఇక్కడ నివసించే ప్రజల అందరి పైన ఉన్నది. ఇక్కడ ఎవరిని చెత్తాచెదారం చెడు పదార్థాలను వేయరాదు. మ్యానువల్ పైన ఏ విధమైన వాహనాలు కూడా నిలుపరాదు. పైన వివరించిన హెచ్చరికలను అతిక్రమించిన వారిపై జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ చెత్తాచెదారం వేయటం వలన వర్షాలకు తడిసి కంపు కొడుతున్నాయి. బస్తీలలో కాలనీలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వలన ఆ చెత్త కుళ్ళి దోమలు ఈగలు చేరి మలేరియా డెంగు వంటి విష జ్వరాలు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అటు లింగంపల్లి గ్రామం వైపు వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్ళవలసి వస్తుంది. అక్కడ చెత్తాచెదారం వేయడం వలన ఈగలకు దోమలకు కీటకాలకు ఆవాసంగా మారుతున్నాయి. అక్కడ చెత్త వేయడం వలన వీధి కుక్కలు ఆ చెత్తను గుంజి రోడ్డు మొత్తం చేసి రోడంతా కంపుగా మారుస్తున్నాయి. అక్కడ చెత్త వేయరాదని బ్యానర్ కట్టిన అదేమీ పట్టనట్లు ప్రజలు వివహరిస్తున్నారు. జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలు ఉన్నా వాటిలో వేయకుండా అక్కడ రోడ్డుపై వేస్తున్నారు. అదేవిధంగా స్వేచ్ఛ ఆటోల డ్రైవర్లు సిబ్బంది అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అక్కడ నివసించే ప్రజలు బండ్లపై వెళ్ళుతూ పారేస్తున్న వారు జిహెచ్ఎంసి అధికారులు తగిన చర్య తీసుకుని అక్కడ పరిశుభ్రంగా ఉంచాలని వెంకట్ రెడ్డి కాలనీ లింగంపల్లి గ్రామ కాలనీవాసులు కోరుచున్నారు.



## ఖాళీగా ఉందని విలియా మూన్ పాఠశాల స్థలంపై కన్నేసిన అక్రమార్కులు!

– భారీగా తరలివచ్చిన క్రైస్తవులు – స్థలానికి ప్రాంగణం నిర్మించేందుకు కాలువ ఏర్పాటు
– 35 ఎకరాల 17 గుంటల భూమి ట్రస్ట్ దే – తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్దన్





**తాండూర్ జులై 26 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం విలియా మూన్ పాఠశాల అలంకరణ ట్రస్ట్ పేరుపైన ఉందని ఇట్టి భూమి మొత్తం 35 ఎకరాల 17 గుంటల విస్తీర్ణం ఉందని తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలియా మూన్ పాఠశాల ప్రాంగణానికి సంబంధించిన సర్వే నంబర్ 61లో 18ఎకరాల13 గుంటల విస్తీర్ణం కలిగిన భూమి ఉండగా, సర్వే నంబర్ 62లో 17 ఎకరాల 04 గుంటల విస్తీర్ణం కలిగిన భూమి విలియా మూన్ పాఠశాల ట్రస్ట్ పేరు మీద ఉందని ఆయన వెల్లడించారు. గత ఆరు దశాబ్దాలకు పైగా ఇట్టి భూమి పాఠశాల ట్రస్ట్ స్వాధీనంలో ఉందని చెప్పారు. భూమికి హద్దులు లేకపోవడం మూలంగా కొందరు అక్రమార్కులు కావాలని కబ్జా చేసే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. కబ్జా చేస్తే క్రైస్తవులందరూ ఊరుకోబమని హెచ్చరించారు. ఖాళీగా ఉంది కదా అని కబ్జా చేసే ప్రయత్నం మానుకోకపోతే మా సత్తా ఏంటో చూపిస్తామని గుర్తు చేశారు. జెసిపిల సహాయంతో ప్రాంగణానికి ప్రహరీ నిర్మించేందుకు కాలువ తీసే ఏర్పాట్లు చేశామన్నారు.

ఎవరు అడ్డు వచ్చినా పాఠశాల ప్రాంగణంలోనికి అడుగుపెట్టనివ్వమని హెచ్చ రించారు. పాఠశాల ప్రాంగణంలోకి చొరబడి అక్రమంగా హద్దులు నిర్మించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ సభ్యులు, తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని క్రైస్తవులు, పాస్టర్లు, సంఘ సభ్యులు, సంఘ పెద్దలు భారీగా తరలివచ్చారు.

## సీడీయంఏ కార్యాలయ ముట్టడి చేస్తాం

– మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు – కార్మికులకు అండగా నిలిచిన సిఐటియు





**తాండూర్ జులై 26 ప్రజాజ్యోతి :** తాండూర్ పురపాలక సంఘంలోని వివిధ వార్డులో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న పరిస్థితి కార్మికులు సిఎండిఎ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్,సీఐటీయూ సంయుక్తంగా తలపెట్టిన చలో సీడీయంఏ కార్యాలయం ముట్టడికి తాండూర్ పట్టణంలో మున్సిపల్ కార్మికులు భారీగా తరలి వెళ్ళమని చెప్పారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. అలాగే కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం రూ 26 వేల కనీస వేతనం చెల్లించాలన్నారు. అంతే గాకుండ కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు పీఫ్, ఈఎస్ ఐ సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి వికారాబాద్ జిల్లాలోని ఆయా మున్సిపాలిటిలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారని సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) తాండూర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్,బి శ్రీనివాస్, కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారని చెప్పారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రిజర్వేషన్ డే




**పరిగి, జూలై 26 (ప్రజాజ్యోతి) :** రెండు వేల సంవత్సరాలుగా అక్షరాలు చూడని, మంచినీళ్లు త్రాగడానికి పోరాడి ప్రాణాలు వదిలిన సమాజంలో, రెండువేల సంవత్సరాలుగా బానిసత్వమే ఈ సమా జాన్ని చూసి సిగ్గుపడిన రోజుల్లో అలాంటి చీకటి సమాజానికి 26 జూన్ 1874న సూర్యోదయంలా ఉదయించి వేగుచుక్కై ఛత్రపతి సాహు మహారాజ్ నిలిచారని ఎల్ హెచ్‌పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ అన్నారు. జులై 26న రిజర్వేషన్ డే సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేవలం తన 28వ సంవత్సరాల వయస్సులోనే ఈ దేశ మూలవాసి ప్రజలకు తన కొల్హాపూర్ రాజ్యంలో దేశంలో మొదటిసారిగా విద్య ఉద్యోగం అధికారంలో 50% భాగస్వామ్యం (రిజర్వేషన్లు) కలిపించి బ్రాహ్మనీయ పైశాచికత్వ నాయకత్వాన్ని కూల్చి మానవ విలువలకు మానవత్వానికి చట్టం చేశారని తెలిపారు. 26 జులై 1902న 50% భాగస్వామ్య రిజర్వేషన్లు కల్పించిన మహోన్నతుడు, ప్రజల ప్రేమికుడు, ప్రజలరాజు, ప్రజల రాజ్య నిర్మాత మన ఛత్రపతి సాహూ మహారాజు అని, ప్రపంచ మానవ హక్కుల నేత భోది సత్వుడు, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ని ప్రపంచానికి అందించిన మహోన్నతుడు ఛత్రపతి సాహుమహారాజ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ రవీంద్రమాలి, ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ నాయక్, శ్రీకాంత్ నాయక్, రాంజీ, బిచ్చా నాయక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో

– మొదటి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు – అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది. అన్నం పరబ్రహ్మ స్వరూపం




**యాలాల జూలై 26 ప్రజా జ్యోతి :** నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి యాలాల మండలం పరిధిలోని జుంటుపల్లి దగ్గరలో దట్టమైన అడవి ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి,(బ్రహ్మసూత్రం కలిగిన) శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మొదటి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వంటవారపు చేసుకుని ఉపవాసలు విడిచారు జుంటుపల్లి గ్రామనికి చెందిన కోయిలకొండ అశోక్ దంపతులు అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి,వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వ దించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు అన్నదానం నిర్వహించిన అశోక్ దంపతు లను ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న దానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలి పారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘవేందర్ రావు, హన్మంత్ రావు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు,

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు




**యాలాల్ జులై 27 ప్రజా జ్యోతి :** యాలాల మండలం కేంద్రంలోని కేజీబీవిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్ తెలుగు మీడియం లో 16 సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఎస్వో మంగమ్మ తెలిపారు ఆసక్తి గల బాలికలు పదోతరగతి మేము టి సి బోనఫైడ్ కులం ఆదాయం సర్టిఫికెట్లు ధ్రువ పత్రాలతో పాటు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు రావాలన్నారు ఇతర సమాచారం కోసం 7660986383,9505081830,7702959689. నెంబర్లను సంప్రదించగలరని సూచించారు.

## జయకృష్ణకు మాతృ వియోగం

**బొంరాస్ పేట్ జూలై 26 ప్రజాజ్యోతి :** బొంరాస్ పెట పరిధిలోని మెట్ల కుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయకృష్ణకు మాతృ వియోగం సంభవించింది. ఆయన మాతృ మూర్తి ప్రమీలదేవి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్ను మూశారు. ఆమె మరణ వార్త తెలిసి ఆయన స్వగ్రామం మెట్లకుంట లో విషాద చాయాలు అలుముకున్నాయి. శనివారంవారి స్వగ్రామం మెట్లకుంట లో భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు అధికార, విపక్ష నేతలు మరియు ఆయన అభిమానులు మాతృ మూర్తి కి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాతృ వియోగం తో భాద పడుతున్న పిఏసిఎస్– మెట్లకుంట చైర్మన్ జయకృష్ణ ను నేతలు ఓదార్చారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, నరసింహ నాయుడు బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబయ్య నాయుడు,బారాస పార్టీ మండల ఉపాధ్యక్షుడు రవి గౌడ్, మల్లేష్ , బాల్ రాజ్ గౌడ్ మరియు మెట్ల కుంట గ్రామ పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• సైదాపూర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పి.వెంకట్ రెడ్డి



**మోమిన్ పేట్ జూలై 26 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు భారీ వర్షాల దృశ్య ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తమై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు వెళ్లాలని సూచించారు అద్భుతంగా ప్రవహిస్తున్న వాగులో కాలువలు చెరువుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు చెట్ల కింద పాడైన భవనాల క్రింద శిథిలా వస్తలో ఉన్న భవనాల్లో ఉండవద్దని అన్నారు విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని వెల్లడించారు వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

చక్రం పల్లి విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.. బాల్ రెడ్డి



**మోమిన్ పెట్ జులై 26 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల గ్రామ ప్రజలకు తెలపడం జరిగింది రాబోయే రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉంటాయని ఆయన అన్నారు గ్రామంలో ఉన్న ప్రజలు చెరువుల్లోకి చెట్ల కింద ఉండకూడదని జాగ్రత్తగా ఉండాలని పంట పొలాలకి వెళ్లకూడదని అన్నారు కరెంటు స్తంభాల వద్ద ఉండవద్దని తెలిపారు కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదకరమైన ఇళ్లల్లో ఉండకూడదని ఆయన తెలిపారు మండలంలో ప్రతి గ్రామంలో ప్రమాదకరమైన ఇండ్లలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల వద్దకు వెళ్లి వారు చెప్పినట్లయితే వారు మీకు సురక్షితమైన స్థలంలో గ్రామ ప్రజలనుఉంచుతారు అని ఆయన తెలిపారు ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామంలో విలేజ్ సెక్రెటరీలు అందుబాటులో ఉంటారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

**సోమవారం రవి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇన్చార్జి ఇందిరమ్మ కమిటీ మెంబర్ మోమిన్పేట్. వికారాబాద్ జిల్లా**



**మోమిన్ పేట్ జూలై 26 (ప్రజాజ్యోతి) :** ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాకలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన చెట్టరీత్యా చర్య తీసుకోవలెను నిరాధారమైన వ్యాఖ్యలు చేసి ముఖ్యమంత్రి యొక్క పరువు ప్రతిష్టలను కలిగించిందు కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచినాడు కాంట్రా క్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసేటటువంటి వాడు తన నియోజకవర్గ ప్రజలకు చెల్లను చెక్కులిచ్చి మోసం చేసిందు ఇట్లాంటి మోసగాడు కల్వకుంట కుటుంబానికి శాకిరి చేస్తుండు కేసీఆర్ కేటీఆర్ మెప్పు కోసము గౌరవ ముఖ్యమంత్రి పైన అనుచిత వ్యాకలు చేసిన కౌశిక్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి పోలీస్ వారికి విన్నవిస్తూ భవిష్యత్తులో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ ఇలాంటి మాటలు మరొకసారి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ జరిగిన అడ్డుకుంటాం ఖబర్దార్ కౌశిక్ రెడ్డి.

## అలుగు పారుతున్నా లక్నాపూర్ ప్రాజెక్ట్



**పరిగి, జూలై 26 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగిలో గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి లక్నాపూర్ ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. భారీగా వచ్చిన వరద నీటికి ప్రాజెక్టులో నీరు అలుగు పారుతుంది. గత సంవత్సరము వర్షాలు తక్కువ పడడంతో ప్రాజెక్టు కు నీరు అనుకున్నంత రాలేవని ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురుస్తుండంతో భారీగా నీరు చేరి ప్రాజెక్టు అలుగు పారుతున్నందుకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలుగు పారుతున్నా దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన వారు అక్కడికి చేరుతున్నారు. అక్కడ అహ్లాదోకరమైన వాతావరణంగా మారింది.

## పల్లవి డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు




**పరిగి, జూలై 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేద్రం లోని పల్లవి డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, ఎన్ సి సి క్యాడెట్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ బస్వరాజ్, హవాల్దార్ నారాయణ గౌడ్, ఇసయ్య (జిల్లా యువజన ఆఫీసర్) హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ ను దేశవ్యాప్తంగా జరుపబడుతుందని, 1999 జూలై 26 న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యం పై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని, కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిందని, ఈ విజయానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల ధైర్యసాహసాలను గుర్తుచేశారు. భారత్ తన సరిహద్దులను సురక్షితంగా ఉంచుకోవడం అలాగే సైనిక సంసిద్ధతను మెరుగుపరచుకోవడం కోసం, సరిహద్దులో ఉన్న జవానుల కృషి అభినందనీయమ ఎన్ సిసి క్యాడెట్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లవి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ సిసి ఆఫీసర్, కళాశాల అధ్యాపకులు, ఎన్ సి సి క్యాడేట్లు పాల్గొన్నారు.

## అల్లీపూర్ గ్రామం లో ట్రాఫిక్ నియంత్రించడానికి 40 వేల రూపాయలతో ట్రాఫిక్ స్టాపర్లు ఏర్పాటు చేసిన కమలాపురం రాజన్న

రాయికల్ జులై 26 (ప్రజా జ్యోతి )
అల్లిపూర్ గ్రమంలో కార్యక్రమాలు మరియు పండగల సందర్భంగా ట్రాఫిక్ మళ్ళించడానికి ఉన్న ఇబ్బందిని అత్తినేని (కమలాపురం) రాజన్న దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి 40 వేల రూపాయలతో నాలుగు రోడ్డ మీద



పెట్టే స్టాపర్లు చేపించడానికి ముందుకు వచ్చి వెల్దార్ కులాసా ప్రవీణ్ కీ డబ్బు ఇవ్వడం జరిగింది వారికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇందులో వివిధ కులాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జూలై 26,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.నర్సింగ్ కళాశాల డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, క్లాస్ రూమ్,పరిసరాలను పరిశీలించి,



విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,భోజనం నాణ్యతను విద్యార్థులను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మెడికల్ నర్సింగ్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.

## కళాశాలలో అమ్మ ఆదర్శ కమిటీ

కొడిమ్యాల,జూలై 26,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మ ఆదర్శ కళాశాల కమిటీని ప్రిన్సిపాల్ వేణు ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షురాలిగా మల్యాల సునీత,సభ్యులుగా కట్టెకోల



గంగజల,సురుగు శ్రీలత,షబానా,జయ,నూర్జహాన్,పులి స్వర్ణలత ఎన్నికయ్యారు.సునీత మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూలపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి) , జూలై-26:
మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జూలపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,హోమండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా గ్రౌండ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సంబంధించిన యాప్ లో వివరాల నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి జర్గకుండా జాగ్రత్తలు పాటించాలని, వ్యాధి గ్రస్తులైన ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ వైద్య అధికారిని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడి హౌసింగ్ రాజేశ్వర్, జూలపల్లి ఎంపీడీవో పద్మజ , తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్, ఏఈ హౌసింగ్ నవ్య, మండల విద్యాశాఖ అధికారి సరస్వతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు చెక్ పెట్టాలి-అవగాహనే రక్షణ!

**డా.కేస కౌశిక్ సాయి**

జగిత్యాల, జులై26, ప్రజాజ్యోతి
వర్షాకాలం వచ్చిందంటే ప్రకృతి పరంగా సౌందర్యాన్ని అందించడమే కాదు, అనేక రకాల ఆరోగ్య భయాలను కూడా తీసుకువస్తుంది. హానికరమైన మైక్రోఆర్గానిజంలువృద్ధిచెందేందుకు అనుకూలంగా ఉండే ఈ కాలంలో నీటి కాలుష్యం, ముద్దగా ఉండే వాతావరణం, తేమ పెరిగిన పరిసరాలు అనేక రకాల వైరస్‌లు, బాక్టీరియా, ఫంగస్‌లకు పెరుగుదలకు దారితీస్తాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, ముందస్తుగా మేల్కొని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ప్రతి ఒక్కరూ వర్షాకాల ఆరోగ్యమంటే ఏమిటో, వచ్చే వ్యాధులేమిటో, వాటి నివారణ మార్గాలేమిటో తెలుసుకోవాలి.
ఈ కాలంలో ఎక్కువగా కనిపించే జ్వరాలలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా మొదటివి. ఇవి అన్నీ దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు. మన ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకూడదు. ప్లాస్టిక్ కంటైనర్లు, నీటి బకెట్లు, గడియారాల కింద వదిలే నీటిలో దోమల గుడ్లు పెడతాయి. కాబట్టి వాటిని తరచూ శుభ్రం చేయాలి. ఇంట్లో మస్కిటో నెట్‌లు వాడాలి. రాత్రిళ్ళు దోమల కాయిల్స్ లేదా లిక్విడ్స్ వాడటం, ఒడోమాస్ క్రీమ్‌లతో చర్మాన్ని రక్షించడం మంచిదే. ఈ రకంగా మనం ప్రాథమికంగా రక్షణ తీసుకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు.ఇంకా ఒక ప్రధాన సమస్య డయేరియా. వర్షాకాలంలో మురికినీటి మేళకజోలుతో కలుషితమైన నీరు తాగడం లేదా అలాంటి నీటితో వండిన ఆహారాన్ని తీసుకోవడం వలన డయేరియా కలుగుతుంది. ఇది జీర్ణాశయ వ్యాధి. విరేచనాలు, వాంతులు, నీరసం వంటి లక్షణాలు కలిగి ఉంటాయి. ఈ వ్యాధి నుంచి తప్పించుకోవాలంటే శుభ్రమైన నీటిని మరిగించి తాగాలి. వేడి వేడి హోం ఫుడ్ తీసుకోవాలి. బయట చిరుతిళ్లు, స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా మానేయాలి. చేతుల పరిశుభ్రత చాలా ముఖ్యం. వంటకాలకు ముందు, తినే ముందు, టాయిలెట్ వెళ్లిన తర్వాత కచ్చితంగాసబ్బుతో కడుక్కోవాలి. ఇలా చేస్తేడయేరియా సులభంగా రాకుండా అడ్డుకోగలం.
వర్షాకాలంలో సాధారణంగా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు అధికంగా వ్యాపిస్తాయి. శరీరంలో తేమ పెరగడం, చల్లదనం అధికమవడం వలన రోగనిరోధక శక్తి బలహీనమవుతుంది. ఫ్లూ లక్షణాలు తుమ్ములు, దగ్గు, జ్వరం మొదలైనవి. ఒకరికి వచ్చిన ఫ్లూ మిగతావారికిసులభంగావ్యాపిస్తుంది. అందుకే జలుబుతో బాధపడే వారు మాస్క్ ధరించాలి, చేతిలో రుమాలు లేదా టిష్యూ పెట్టుకొని తుమ్మాలి. ఇతరులతో హ్యాండ్ షేక్, వ్యక్తిగత వస్తువుల వినియోగం మానుకోవాలి. ఇలాంటి అప్రమత్తత చిన్న విషయమే కానీ, పెద్ద వ్యాధి వ్యాప్తిని అడ్డుకోగలదు.
ఇంకొక ముఖ్యమైన జబ్బు టైఫాయిడ్. కలుషితమైన నీరు, అపరిశుభ్ర ఆహారం వలన వస్తుంది. ఇది జీర్ణాశయం, కడుపు, తల వెనక భాగం, ఒళ్లు తదితర ప్రదేశాల్లో నొప్పులను కలిగిస్తుంది. ఇది పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.
జాండిస్ (పచ్చకామెర్లు) కూడా వర్షాకాలంలో విరివిగా కనిపించే సమస్య. ఇది కాలుష్య నీరు, అస్వచ్ఛ ఆహార వాడకం వల్ల వస్తుంది. లివర్‌ను ప్రభావితం చేస్తుంది. కళ్లలో పసుపు రంగు, మూత్రంలో మార్పు వంటి లక్షణాలుంటాయి. దీనిని నివారించేందుకు శుద్ధ నీరు మాత్రమే తాగాలి. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలి. బయట పానీయాలను మానేయాలి. ఇంట్లో ఉన్నవారు కూడా వంటకాల్లో పరిశుభ్రత పాటించాలి.
వర్షాకాలం చెప్పగానే కలరా అనే వ్యాధిని మర్చిపోకూడదు. ఇది ఒక అంటువ్యాధి. పూర్వ హెచ్చరిక లేకుండానే వ్యాపించే అవకాశం ఉంది. అధికంగా నీరు పోయడం, శరీర దురద వంటి సమస్యలు కలుగుతాయి. కలరా నివారణకు ముఖ్యంగా పరిశుభ్రతే కీలకం. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వేడి వేడి తాజా ఆహారం తీసుకోవడం, నీటిని మరిగించి తాగడం వంటి అలవాట్లు పాటిస్తే ఈ వ్యాధిని కూడా పూర్తిగా నివారించవచ్చు.
సామాన్యంగా ఈ వ్యాధులన్నింటికీ మూల కారణం అస్వచ్ఛతే. అందుకే ప్రజల్లో పారిశుద్ధ్యం పట్ల అవగాహన పెరగాలి. ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. తాగు నీరు శుద్ధి చేసి వాడాలి. నిత్యజీవితంలో స్వచ్ఛతను అలవాటు చేసుకుంటే అనేక మానసిక, శారీరక బాధల నుంచి తప్పించుకోవచ్చు. ప్రభుత్వం, స్థానిక సంస్థలు తమ విధానాల ద్వారాచలనంకలిగించాలి.విద్యార్థుల దగ్గరి నుండి ముసలివాళ్ల వరకూ పరిశుభ్రతను జీవనశైలిగా మార్చాల్సిన అవసరం ఉంది.



వర్షాకాలం రోగాలకు అనుకూల కాలం కావచ్చు. కానీ మన జాగ్రత్తలే ఆరోగ్య రక్షణకు అస్త్రం అవుతాయి. ప్రజలందరికీ ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉండాలి. అవగాహనతో కూడిన చర్యలే మంచినీటి జ్వరాల దాడులను ఎదుర్కొనే దిక్కుగా నిలుస్తాయి. మనం ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆనందంగా ఉంటుంది. కాబట్టి వర్షాకాలాన్ని ఆనందంగా ఆస్వాదించాలంటే ముందుగా జాగ్రత్తగా ఉండాలి.
జ్ఞాపకం పెట్టుకోండి– వర్షం ఒక వరం! కానీ నిర్లక్ష్యం వల్ల అది శాపంగా మారకూడదు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

**జిల్లా ఎస్పిఅశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల టౌన్, జూలై 26,(ప్రజాజ్యోతి)
లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచార%శీ%కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. శనివారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భరోసా సెంటర్ యొక్క పని తీరు బాధిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు ,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పొక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని,రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారుల కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

ఎల్లారెడ్డిపేట,జూలై :26 (ప్రజాజ్యోతి)
మూడు రోజుల క్రితం ఆంధ్ర బుచ్చయ్య అనారోగ్యంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎనగందుల నర్సింలు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



## అత్యవసర సేవ లకు అందుబాటులో లేని అంబులెన్స్

కోనరావుపేట:జూలై.26(ప్రజా జ్యోతి)
అభివృద్ధికి నోచుకొని మారుమూల ప్రాంతామైన కొనరావుపేట మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు జరిగితే గానీ మరే ఇతర సమస్యలు ఎదురైతే కూడా అందుబాటులో ఉండవలసిన అంబులెన్స్ మండల కేంద్రంలో కానరాని పరిస్తితి నెలకొన్నదని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ అన్నారు గత కొన్ని రోజులుగా ఎమర్జెన్సీ కోసం 108 కాల్ చేస్తే గాని వీరపల్లి నుండి గాని చందుర్తి గాని సిరిసిల్ల నుండి వచ్చే పరిస్థి ఉందని మండల కేంద్రంలో 108 మూడు నెలల ముచ్చటయింది ప్రజలకు సేవలు అందించే అంబులెన్స్ కనబడకపోవడం చాలా దురదృష్టకరమనీ కోనరావుపేట మండల కేంద్రానికి కేటాయించినటువంటి



ఆంబులెన్స్ అందుబాటులో లేకపోవటంవలన ప్రజల కష్టాలు అన్నమో రామచంద్ర అన్నట్టు ఉంది ఎమర్జెన్సీ ఆసుపత్రికి వెళ్ళాలి అంటే సుమారు ఇరవై కిలోమీటర్ల దూరములో ఆస్పత్రి ఉండటం వలన తొందరగా రావలసిన అంబులెన్స్ రాకపోవడం తో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే అంబులెన్స్ మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలోబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, గడిగె గంగాధర్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి జింక వెంకటి ఉపాధ్యక్షులు చింతల పరుశురాం మోతుకు మోహన్,మైలారం వెంకటేశం, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇల్లందకుంట లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ఎమ్మెల్యే పై పోలీసు స్టేషన్ లో పిర్యాదు**

**ఎమ్మెల్యే ని నియోజకవర్గంలో తిరుగానివ్వం**

ఇల్లందకుంట,జూలై26( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేశామని తెలిపారు. ఎమ్మెల్యే తీరు రోజురోజుకు పాతాళానికి దిగజారుతోందని హుజురాబాద్ ఔన్నత్యాన్ని తన వ్యవహార శైలితో భాష తీరుతో బరితెగింపు వేషాలతో నవ్వుల పాలు చేస్తున్నాడని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రుల మీద ఇలాంటి అనుచిత వ్యాఖ్యల్ని చేయడమంటే ఇది ముమ్మాటికి కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో ఈ వ్యాఖ్యలను చేపిస్తున్నట్టుగా మేము భావిస్తా ఉన్నాం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ 10 ఏళ్లలో చేయని అభివృద్ధి, గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసాన్ని నేడు 18 నెలల్లోనే చక్కదిద్ది అనేక సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల మెప్పు పొందడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు వరుసలో ఉండడం చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో చెపిస్తున్నట్లు తెలిపారు.. ఎవరి మెప్పు కోసమో ప్రజా నాయకుల మీద ప్రజా ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రివర్గం మీద అవాక్కులు చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకోమని, పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలు నిరూపించకపోతే ఏ గ్రామంలో తిరగనివ్వమని భౌతిక దాడులు కూడా వెనుకాడమని ఈ సందర్భంగా హెచ్చరించారు..
తెలంగాణ ఉద్యమకారుల మీద రాళ్లు రువ్విన తెలంగాణ ద్రోహి కౌశిక్ రెడ్డికి కేసీఆర్ పెద్దపీట వేసి ఉద్యమకారులను అవహేళన చేసి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే హుజురాబాద్ లో రౌడీయిజంతో, బెదిరింపులతో అధికార దుర్వినియోగం చేసి అక్రమ వసూళ్లకు పాల్పడి కేటీఆర్ బర్త్డేలకు టిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లకు బ్లాక్మెయిలింగ్ తో డబ్బులు వసూలు చేసినటువంటి నీచపు చరిత్ర కౌశిక్ రెడ్డి దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, బుర్ర రమేష్ ,కారింగుల రాజేందర్, గైకోటి రాజు, మ్యాడద తిరుపతిరెడ్డి, బోగం సాయి, గురుకుంట్ల స్వామి, గూడెపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్ళకూడదు

జగిత్యాల టౌన్,జూలై 26,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా లోనీ సమస్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు సభ్యులకు గోదావరి నది, ఎల్లంపెల్లి బ్యాక్ వాటర్ లైసెన్స్ దారులకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం జిల్లాలో భారి వర్షములు కురుస్తున్నందున గోదావరి నది, చెరువులు, కుంటలు వాగులలో భారీగా వరదనీరు చేరుతున్నందున ఎవరు కూడా చేపల వేట చేయరాదు.వరద ఉధృతి ప్రాణనష్టం సంబధించే అవకాశం ఎక్కువ ఉన్నాయి.కావున మత్స్యకారులు, లైసెన్స్ దారులు ఎవరు కూడా చేపల వేట చేయరాదు చెరువులు, కుంటలు, మత్తడి దగ్గర ఇనుప జాలీలు, సిమెంట్ దిమ్మెలు, కర్రలు అడ్డుగా పెట్టకుండా ఉండగలరు అని జిల్లా మత్స్యశాఖ అధికారి అని అన్నారు.

## కూలిన ఇల్లు.. పరామర్శించిన కాంగ్రెస్ లీడర్లు

**- మండల కేంద్రం ఎల్లారెడ్డిపేటలో ఘటన**

ఎల్లారెడ్డిపేట, జూలై :26 (ప్రజా జ్యోతి)
రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఓ ఇల్లు కూలిపోయిన ఘటన ఎల్లారెడ్డిపేట లో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండం శ్రీను పెంకుటిల్లు పై కప్పు శనివారం వేకువ జామున కూలిపోయింది. దీంతో వారి కుటుంబానికి నీడ లేకుండా అయ్యింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో






వారికి ఎలాంటి ప్రాణాపాయం కలగలేదు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ లీడర్లు చెన్ని బాబు, మాజీ ఉపసర్పంచ్ ద్యాగం నారాయణ, మాజీ వార్డు సభ్యుడు పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట బుచ్చగౌడ్ తదితరులు కలిసి పరామర్శించారు. జరిగిన ఘటనను స్థానిక తహసిల్దార్ సుజాత దృష్టికి తీసుకెళ్లారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలిలి

ఎల్లారెడ్డిపేట,జూలై :26( ప్రజా జ్యోతి)
తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడుతున్నందున ప్రజలు మరియు రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పొలాల వద్ద రైతులు కరెంటు స్టార్టర్లు కరెంటు వైర్లను కరెంటు స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలని భారీ వర్షాలు వరదలు ఆపద




సమయాల్లో జిల్లా అధికారులకు తెలియజేయాలని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాల్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 24/7 నెంబర్ ను 9398684240 కాల్ చేయాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఈ నెల31న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి: టి.యు.సి.ఐ.

## జిల్లా కోశాధికారి అమరపుడి శరత్.

సత్తుపల్లి జూలై26(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికుల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని సకాలంలో జీతాలు లేక, నెలల తరబడి జీతాలు పెండింగ్లో పెట్టడం తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని, జీతాలు,ఈఎస్ఐ,పిఎఫ్ తదితర చెల్లింపులు గురించి కార్మికులు అడిగితే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృతమైందని, సింగరేణి హాస్పిటల్ ప్రభుత్వ సంస్థల్లోని యూనివర్సిటీలలో , మున్సిపల్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బందిని, తీవ్ర మానసిక వేదనకు ఏజెన్సీలు మరియు కాంట్రాక్టర్లు గురి చేస్తున్నారని,వీటికి వ్యతిరేకంగా ఈనెల 31న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కోశాధికారి ఆమర్లపూడి శరత్ కార్మికులకు శనివారం పిలుపునిచ్చారు.
సత్తుపల్లి మున్సిపల్ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ లో శరత్ మాట్లాడుతూ భారాస ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులు కు అన్యాయం చేసింది అంటు గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది ప్రభుత్వ సంస్థలు అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చి, వేతనాలు పెంపుదల చేస్తానని,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఆటో కార్మికులకు 10 వేల నుండి 12,000 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది . సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాలు జీవో లను సవరిస్తానని ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త సీసాలో పాత సార,అనే ధోరణిలో సన్నంగా వ్యవహరిస్తుందని, కార్మికులను ఉద్యోగులను నష్టం చేసే విధంగా పని గంటల పెంపు జీవోను 282లో తీసుకురావడంతో కార్మికుల పట్ల ఉద్యోగస్తుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంత ప్రేమ కనబరుస్తుందో అర్థం అవుతుందని వారు




అన్నారు. హమాలీ మిల్లు భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత జఠిలంగా తయారైందని వారు అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 31న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు. పని గంటల పెంపు జీవో 282ను తక్షణమే రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో లేబర్ కోడ్ ల అమలను వ్యతిరేకిస్తు తీర్మానం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కార్మికులందరికీ 26 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని, కనీస పెన్షన్ ను 9వేలు రూపాయల చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ పుల్లారావు, పూచి రవి, ప్రవీణు, సుధాకర్, సాంబయ్య, యశోద, పుల్లమ్మ, ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలి.... కాంగ్రెస్ నాయకులు.

## కౌశిక్ రెడ్డి పై స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.

సత్తుపల్లి జూలై26(ప్రజా జ్యోతి).

పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,దుర్భష లాడినందుకు ఆయనను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి, ఇలాంటి మూరులపై కేసు నమోదు చేయాలని సత్తుపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు శనివారం పాత సెంటర్ నుంచి పాదయాత్రతో స్థానిక పోలీస్ స్టేషన్ లోకి వెళ్లి,సిఐ టి. కిరణ్ కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్



రెడ్డి ఫోన్ టాపింగ్ చేస్తున్నారని, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇష్టా రీతిగా మాట్లాడి నందుకు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేటీఆర్ కౌశిక్ రెడ్డిని ఒక పావు లాగా వాడుకుంటూ, వాళ్లు చేసిన పనులు ఎక్కడ బయట పడతాయో అనే భయంతోటి ముందుగానే ప్రెస్ మీట్ పెట్టి చెప్పించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విఐపి ప్రతి ఫోన్ టాపింగ్ చేసి హీరోయిన్లను సైతం లొంగదీసుకున్న చరిత్ర కేసీఆర్ ఫ్యామిలీకి దక్కిందని, ఇలాంటి పిచ్చి పనులు రేవంత్ రెడ్డి చేయడం జరగదని, ప్రస్తుతం ఫోన్ టాపింగ్ చేసిన సూత్రధారులను అరెస్టు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. కెసిఆర్ కుటుంబంతో లాలూచీపడి, ఒక రాష్ట్ర సీఎంను ఇష్ట వచ్చినావట్లుగా మాట్లాడటం నీ సంస్కారానికి వదిలేస్తున్నామని అన్నారు. అలాంటి వ్యక్తిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, యూనిస్, గఫార్, గోళ్ళమూడి మధు, వంగరి రాకేష్ ,రామారావు,షరీఫ్, టోపీ శ్రీను,రాము,పింగళి సామేలు, దూదిపాల రాంబాబు, భాస్కర్ రావు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ తాకట్టు వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

## వాహనాలు జప్తు

కల్లూరు,జూలై 26(ప్రజా జ్యోతి):
కల్లూరు పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక వడ్డీకి తాకట్టు వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.సబ్ఇన్స్పెక్టర్ డి. హరితకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు శనివారం కల్లూరు పట్టణంలోని మహమ్మద్ హబీబ్ అలియాస్ వడ్డీల బాబా,ఆటో డ్రైవర్ వృత్తి గల వ్యక్తి సామాన్య ప్రజల ఆర్థిక అవసరాలను అవకాశంగా మలచుకుని వాహనాలను తాకట్టు



పెట్టించుకుంటూ అధిక వడ్డీ వసూలు చేస్తున్నాడని గుర్తించారు.
ఈ సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అతడి నివాసంలో సోదాలు నిర్వహించగా,అక్కడ 15 బైకులు,4 కార్లు కలిపి రూ. 90 లక్షల విలువ గల వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ముందుగా చెప్పిన నిబంధనలు ఉల్లంఘించి మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు సబ్ఇన్స్పెక్టర్ హరిత తెలిపారు.
తాకట్టు వ్యాపారంపై సమాచారమివ్వండి: ఏసిపి రఘు
ఈ సందర్భంగా కల్లూరు ఏసీపీ రఘు స్పందిస్తూ %-% ఎవరైనా ప్రబుత్వ అనుమతులు లేకుండా అధిక వడ్డీకి తాకట్టు వ్యాపారం చేస్తున్నట్లు తెలిసినపక్షంలో వెంటనే సమాచారం ఇవ్వాలి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# చిలుకూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే జారే, మువ్వా.

సత్తుపల్లి ఆర్.సి.జూలై26(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన చిలుకూరి ప్రమేలా రాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. శనివారం ఆమె దిశదినకర్మ కావడంతో ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తెలంగాణ



ఐ.డి.సి చైర్మన్ మువ్వా విజయబాబు లు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు, సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ అభిమానులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం .చైర్మెన్
మల్లెల నరసింహారావు. మువ్వా అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# ఆపరేషన్ సక్సెస్

## -ఈఎన్టీ వైద్యురాలి ఆధ్వర్యంలో ముక్కు ఆపరేషన్

ఇల్లందు, జులై 26, ప్రజాజ్యోతి:
పట్టణంలోని రైటర్ బస్తికి చెందిన ఖ్యాతి అనే పెషేంట్ కు శనివారం ప్రభుత్వ ఈఎన్టి వైద్యురాలు డా. రవి తేజస్వి ఆధ్వర్యంలో చేసిన ఆపరేషన్ సక్సెస్ అయిందని ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డా. హర్షవర్ధన్ తెలిపారు. ముక్కులో ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న



పేషెంట్ కు ఈఎన్టీ డాక్టర్ రవి తేజస్వి సర్జరీ (వంకర పోయిన ముక్కు దూలము సరి చేయడం, పెరిగిన కండలు తొలగించడం) జరిగిందన్నారు. ఈ సర్జరీ కోసం పేషంట్ తల్లిదండ్రులు ఖమ్మంలో ఇఎన్టి డాక్టర్ ను సంప్రదించగా సర్జరీకి రూ. 40 వేలు ఖర్చు అవుతుందని పరీక్షలు చేసి చెప్పారని తెలిపారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అందించిన చేయూత, డిసిహెచ్ఎస్ డాక్టర్. రవి బాబు సహాయ సహకారాలతో అత్యంత క్లిష్టతరమైన ఖర్చుతో కూడిన ఈఎన్టి సర్జరీలు ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పద్ధతిలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి తేజస్వి, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ ఫర్జానా, హెడ్ నర్సు భారతి, నర్సింగ్ ఆఫీసర్ లలితలను అభినందించారు.

# నూతన గోదావరి బ్రిడ్జిపై ముంపు ప్రమాదం

భద్రాచలం,జూలై 26,ప్రజాజ్యోతి :
గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలిచిపోవడం వల్ల



ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, బ్రిడ్జి జీవితకాలం కూడా తగ్గుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యను గుర్తించిన చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ బాసు లు స్వయంగా డ్రైనేజ్‌ను శుభ్రపరిచి, నీటి నిల్వ సమస్యను తాత్కాలికంగా నివారించారు.
ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, బ్రిడ్జి నిర్వహణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రయాణీకుల భద్రతను, బ్రిడ్జి మన్నికను కాపాడాలని చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ బాసు లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

రంగారెడ్డి,జూలై24( : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,జూలై 26న భారత దేశ అఖండ విజయాన్ని మననం చేసుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే,సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని అన్నారు. సైనికులు నిబద్ధత, క్రమశిక్షణ కు మారుపేరని, మనం రోజువారీ చర్యల్లో క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు.సైనికుల స్ఫూర్తి యువతలో నిండి వుండాలన్నారు. మాజీ సైనికులు,సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఫ్రీడమ్ పార్క్ లో కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య,ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎం. చంద్రశేఖర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డిసిపి రామోజీ రమేష్,వింగ్ కమాండర్ సురేంద్ర,జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ బాధ్యులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# అధికారులు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

భద్రాచలం టౌన్, జూలై 26 (ప్రజాజ్యోతి):

భద్రాచలం పట్టణంలోని సమస్యలపై అధికారులు స్పందించకపోతే సిపిఎం పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, తక్షణమే అహోబిలం మఠం వెనుక ఉన్న చెరువు నీటిని బయటకు తోడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై శనివారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ బజార్, అంబా సత్రం ఏరియాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అహోబిలం మఠం వెనుక కరకట్టకు ఆనుకొని ఉన్న చెరువు పూర్తిగా నిండిపోయి దాని బ్యాక్ వాటర్ తో చుట్టూ ఉన్న సుమారు 150 కుటుంబాలు ముంపు గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. చెరువు నీరు బయటకు వెళ్లే డ్రైను పూడిక తీయకపోవడంతో ఈ ప్రమాదం ఏర్పడిందని తక్షణమే డ్రైను పూడిక తీయించాలని చుట్టూ ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చెరువు నీరు బయటకు పోకుండా ఇండ్లు ముంపు గురయ్యే పరిస్థితిలో ఆనాటి ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్స్ సున్నం రాజయ్య గారు నాటి సబ్



కలెక్టర్ భవేష్ మిశ్రా ఇతర అధికారులతో మాట్లాడి మణుగూరు సింగరేణి నుండి మోటార్లు తెప్పించి చెరువు నీటిని మొత్తం బయటకు తోడించారని,ఆ ప్రాంతం ముంపు గురికాకుండా కాపాడారని గుర్తు చేశారు. నేడు ఉన్న పరిస్థితిపై స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించటం లేదని సిపిఎం నాయకుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు . ఒకపక్క వర్షాలు, మరోపక్క గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి చెరువులోని నీటిని బయటకు పంపించే విధంగా పూడికలు తీయించి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, ధనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, పార్టీ సభ్యులు హైమావతి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# కార్పొరేట్ కు ధీటుగా ఇల్లెందు ప్రైవేటు స్కూల్స్ లలో నాణ్యమైన విద్య

ఇల్లెందు, జులై 26, ప్రజాజ్యోతి:
ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలనే కోరిక ఉన్న పేద తల్లి తండ్రులకు అందుబాటు ఫీజులతో నగరాల్లోని కార్పోరేట్ విద్యా సంస్థలకు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా సంస్థల వ్యాపార ప్రకటనల ముందు తమ లాంటి వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ వెంకటస్వామి, ట్రస్మా రాష్ట్ర నాయకుడు, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్






ధీటుగా ఇల్లెందు డివిజన్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ట్రస్మా రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ లో జరిగిన ఇల్లందు డివిజన్ బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రభుత్వం, పౌర సమాజం కార్పోరేట్ విద్యా సంస్థలతో బడ్జెట్ పాఠశాలలను పోల్చి చూడవద్దని కోరారు. తాము జీవనోపాధి పొందుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ సంపూర్ణ అక్షరాస్యత కోసం తమ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా జిల్లా నాయకులు నామా సుధాకర్, టి. సుధాకర్, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, వంగపండ్ల మహేందర్, సర్వేశ్వరరావు, దండ రాంచందర్, ఒంగూరి శ్రీనివాసరావు, రామకృష్ణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో



కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

మొదటిపేజీ తరువాయి..

. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు



అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళు లర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# జూలై 28, 29లలో హైదరాబాద్‌లో 'ప్రత్యేక బహిరంగ విచారణ' చేపట్టనున్న జాతీయ మానవ హక్కుల కమిషన్

**తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ**

**రాష్ట్ర అధికారులు, ఫిర్యాదుదారులు సమక్షంలో వేగంగా న్యాయాన్ని అందించేందుకు విచారణ**

**మానవ హక్కులపై అవగాహన కోసం రాష్ట్రంలోని సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్**

**మానవ హక్కులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులతో కూడా భేటీ కానున్న కమిషన్**

**అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ**

న్యూఢిల్లీ, (ప్రజాజ్యోతి): జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) 2025 జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పాటు ప్రత్యేక బహిరంగ విచారణ (ఓపెన్ హియరింగ్ అండ్ క్యాంప్ సెట్టింగ్) చేపట్టనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ శ్రీ వి. రామసుబ్రమణియన్.. సభ్యులు జస్టిస్ (డాక్టర్) విద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సయాని ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో (ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ) ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రధాన కార్యదర్శి శ్రీ భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) శ్రీ ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), శ్రీ జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద




ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హక్కులు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశం కానుంది. మానవ హక్కులకు సంబంధించిన వివిధ సమస్యలు, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు త్వరితంగా న్యాయం అందించానికి ఉన్న ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించనుంది. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఇచ్చిన వివిధ సలహాలపై రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థలు తీసుకున్న క్రియాశీల చర్యలను కూడా కమిషన్ సమీక్షించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రంలోని మానవ హక్కుల సమస్యల గురించి తెలుసుకునేందుకు పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షక (హెచ్‌ఆర్‌డీ) ప్రతినిధులతో భేటీ కానుంది. ఈ ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమం ఫలితాలు, ఎన్ హెచ్‌ఆర్‌సీ తీసుకున్న చర్యలను విస్తృత స్థాయిలో తెలియజేసేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన బాధితులకు అక్కడికక్కడే త్వరిత న్యాయం అందించేందుకు 2007 నుంచి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వివిధ రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత వారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది. గతంలో ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటక, గుజరాత్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, మణిపూర్, మధ్యప్రదేశ్, పంజాబ్, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, జార ండ్, అండమాన్-నికోబార్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్రలలో ఈ కార్యక్రమాలను నిర్వహించింది.

## ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్ లో యస్బీఐటికి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనితో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉదేశ్యం అని తెలిపారు.ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు,హ్యాకాథన్ లు, సర్టిఫికేషన్స్ మరియు ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి.ధాత్రి తెలిపారు.తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఏం



స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, టాస్క్ మరియు ఐ.సీ .టీ. అకాడమీ వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని , దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డా౹ జి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ సంధర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు డా సుప్రియా మీనన్, డా కె.స్ఫూర్తి,డా అమిత్ బిందాజ్ , డా చరణ్ సింగ్,డా పద్మావతి,టి.పి.ఒ.యన్.సవిత,కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

మొదటిపేజీ తరువాయి..

చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

మొదటిపేజీ తరువాయి..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ

**పేదలు రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి**

**అనంతగిరి మండలంలో కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ**

**రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**

**ఆర్ డి ఓ సూర్యనారాయణ, ఎం ఆర్ ఓ హిమబిందు**

అనంతగిరి, జులై26(ప్రజాజ్యోతి): అనంతగిరి మండల కేంద్రంలో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశానుసారం శనివారం రోజున రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ,ఎంఆర్ఓ హిమబిందు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని రేషన్ కార్డు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తుందని రేషన్ కార్డులో పేర్లు నమోదు కాని వారు నమోదు చేసుకోవాలని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు ఎవరైనా చనిపోయినా లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదయి ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు పది





సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈరోజు నెరవేరిందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తుందని వీటన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతగిరి మండలంలో కొత్తగా సుమారు 675 రేషన్ కార్డులు పంపిణీ చేశారని తెలిపారు రేషన్ కార్డు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డును మంజూరు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకట నగేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య,బాబు నాయక్,కృష్ణా నాయక్,వైస్ ఎంపీపీ రామ,వేనేపల్లి వెంకటేశ్వరరావు,నాగేందర్ రెడ్డి,కలకోవ వెంకటేశ్వర్లు,జొన్నలగడ్డ కోటేశ్వరరావు,బద్దం కృష్ణారెడ్డి,బుర్ర నర్సిరెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి,హమనుతుల వెంకటయ్య,జ్ఞనేదార్ రెడ్డి,దస్తగిరి,అనిల్ రెడ్డి,నాగుల మీరా,కిరణ్ రెడ్డి,వేణు నాయక్,బి.సత్యనారాయణ,కే.వేణు,రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీకే శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

న్యూఢిల్లీ,జూలై24(ప్రజాజ్యోతి): 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు. ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

## విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

నుంచి హైదరాబాద్‌కు వస్తున్న పోలీసు అధికారుల కారు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది. ఇందులో ఇద్దరు అధికారులు మృతి చెందారు. మృతులు ఇద్దరూ ఏపీకి చెందిన డీఎస్పీలు చక్రధర్‌రావు(57), శాంతారావు(54)గా గుర్తించారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న స్కార్పియో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. రోడ్డు అవతలివైపు పడింది. అటుగా వస్తున్న లారీ.. స్కార్పియోను ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన మృత దేహాలను బయటకు తీశారు. మృతులిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో ఏఎస్పీ కోకా రామ్ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింగరావును ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనపు ఎస్పీ రామ్‌ప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయింది. నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయిందని, ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967